PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — మంగళవారం 14-9-82 — సంపుటం: 65 — సంచిక: 162 — పుటలు: 6 — వెల: 50 పైసలు — HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60

306123

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

రాష్ట్ర నాయకత్వం మార్పు గురించి తీవ్రంగా పరిశీలన

సాదకబాధకాల పరిశీలన బాధ్యత ప్రణబ్, వెంకట్రామన్‌లకు అప్పగింత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:

ఆంధ్రప్రదేశ్‌లో నాయకత్వాన్ని మార్చేందుకుగల అవకాశాల గురించి కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో ఇంతవరకూ తుది నిర్ణయానికి రాలేదు.

పార్టీ అధ్యక్షురాలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గత 3 రోజులుగా అనేక మంది రాష్ట్ర నాయకులతో రాష్ట్ర రాజకీయ పరిస్థితి గురించి చర్చించారు. దాదాపుగా యావన్మంది శ్రీ వెంకట్రామన్ ఎన్నికల్లో పార్టీని గట్టెక్కించలేరని అమెకు చెప్పినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో వచ్చే సంవత్సరారంభంలో ఎన్నికలు జరుగవచ్చు.

రాష్ట్ర నాయకత్వాన్ని మార్చడంలో సాదక బాధకాలు పరిశీలించే బాధ్యతను ప్రధాని శ్రీమతి గాంధీ తమ సీనియర్ సహచరులు శ్రీ ప్రణబ్ ముఖర్జీకీ, శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది.

ప్రధానమంత్రితో కలుసుకున్నవారిలో ఎక్కువమంది తెలుగుదేశం పార్టీవల్ల ఎదురయినప్రమాదాన్నిగురించి, శ్రీ ఎన్.టి. రామారావు పలికిన జనం తిండోన తండాలుగా రావడంగురించి చెప్పినట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ ప్రధానమంత్రితో కలుసుకుని పదేపది నిముషాలు మాట్లాడాక ప్రణబ్ ముఖర్జీని శ్రీ వెంకట్రామన్‌ను కూడా కలుసుకున్నారు. ఆ తరువాత శ్రీ ముఖర్జీ ప్రధాని ఇంటికి వెళ్ళారు.

శ్రీమతిగాంధీ శ్రీ పి. వి. నరసింహారావుతో కూడా రాష్ట్ర పరిస్థితిగురించి చర్చించారు.

ఇది ఇలా వుండగా రాష్ట్రానికి తక్షణం తిరిగి వెళ్ళి, దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించమని కొద్ది రోజులు ఇక్కడ తిష్ఠవేసి కూర్చున్న ఆంధ్రప్రదేశ్ మంత్రులు పదవులకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ సలహా ఇచ్చారని ముఖ్యమంత్రి చెప్పారు.

"మీ సహచరులను తిరిగి వెళ్ళి దుర్భిక్షంతో బాధపడుతున్న ప్రజలకు సేవ చేయమని కోరండి" అని ఆమె అన్నట్లు శ్రీ వెంకట్రామ్ చెప్పారు.

ఇక్కడి కొత్తిరోజులుగా బస చేసున్న రాష్ట్ర మంత్రులలో కొందరు ప్రధాని ఆహ్వానం పైన వచ్చిన వారే. మంత్రులనేగాక మాజీ ముఖ్యమంత్రులు శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ టి. అంజయ్యలను, మరి కొందరు ప్రముఖులను కూడా శ్రీమతిగాంధీ ఢిల్లీ పిలిచినట్లు వార్తలొచ్చాయి. ఆ తరువాత పిలిచినవారూ పిలవనివారూ, ఒకవేళ ప్రధాని తమను సంప్రదించదలిస్తే కూత వేటుదూరంలో వుండదలచినవారు తండోప తండాలుగా రైళ్ళు, విమానాలు ఏవి దొరికితే అవి పట్టుకుని ఢిల్లీ చేరుకున్నారు. గత రెండ్రోజులుగా ఢిల్లీ నగర రాజకీయవర్గాలలో ఆంధ్రప్రదేశ్ నాయకత్వం మార్పు గురించి తప్పితే మరో విషయం చర్చకు రాలేదు.

ప్రధానమంత్రి ఇక్కడికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రికన్నా ముందుపిలిచి మాట్లాడారు. అంతా అయ్యాక చివర్న ముఖ్యమంత్రివిసిలిచి మంత్రులందర్నీ వెళ్ళి దుర్భిక్ష రక్షణ కోరల్లో చిక్కి విలవిల్లాడిపోతున్న ప్రజానీకానికి సేవ చెయ్యమనండి అని సలహా ఇచ్చారంటే ఇది అస్థిరపరిస్థితి ఏర్పడకుండా, పదవులు పోకుండా మాడటానికి అన్నమాట మాత్రమేనని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ వెంకట్రామ్ కూడా ప్రధాని పిలుపుపైనే అదివారం ఇక్కడికి వచ్చారు. తాము రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి గురించి మాత్రమే ప్రధానితో చర్చించామని, రాష్ట్రంలో ఉన్నదేమో పన్న తమ సమక్షం బలపడిందని, రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షాలు వత్తిడి చేసినా అటుపంటి బిల్లు ప్రవేశపెట్టదోమన్న హామీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ఇవ్వకపోవడం విచారకర

(9 వ పేజీ చూడుడు)



బీహారు ప్రెస్ బిల్లుకు బి.జె.పి. నిరసన

హైదరాబాదు, సెప్టెంబరు 13

దేశంలో పత్రికా స్వాతంత్ర్యాన్ని కాలరాచే బిహార్ ప్రెస్‌బిల్లును ఉపసంహరించుకోనేటట్లు రాష్ట్రపతికి తమ వ్యతిరేకతను తెలియజేయాలని బిజెపి నేడు రాష్ట్రగవర్నర్‌కు విజ్ఞప్తి చేసింది.

బీహార్ ప్రెస్‌బిల్లు కేవలం విశ్వసనీయతంగా ఉన్న పత్రికలకు విఘాతం కలిగించడమేకాక రాజ్యాంగంలో పొందుపరిచిన స్వతంత్ర భావాలు కలవారిని దెబ్బతీసేటట్లుందని ఒరిస్సా తమిళనాడులోఉన్న ప్రెస్ వ్యతిరేక చట్టాలను ఉపసంహరించాలని పత్రికలకు స్వాతంత్ర్యం లభించేలా రాజ్యాంగంలో సవరణ చేయాలని. జర్నలిస్ట్‌లను వేధించడం మానుకోవాలన్న తమ డిమాండ్లతో కూడిన విజ్ఞప్తిని బి. జె. పి. నేడు గవర్నర్ శ్రీ అబ్రహాంకు ఈ రోజంపుగా వెళ్ళి సమర్పించింది.

ప్రధాని శ్రీమతిగాంధి బీహారు ప్రెస్ బిల్లును గురించి చేసిన వ్యాఖ్యలలో దేశంలో పత్రికా స్వాతంత్ర్యాన్ని నురుకుగాను పనిచేస్తున్న రాష్ట్రాలలో ఇదేవిధమైన బిల్లులు కాంగ్రెస్ (ఐ) ప్రవేశపెట్టే యోచనలో ఉన్నదేమో నన్న తమ సమక్షం బలపడిందని, రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షాలు వత్తిడి చేసినా అటువంటి బిల్లు ప్రవేశపెట్టదోమన్న హామీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ఇవ్వకపోవడం విచారకర

(9 వ పేజీ చూడుడు)

కర్నూలు జిల్లాలో 11 లక్షల ఎకరాలలో పంట నాశనం: రు. 50 కోట్లు నష్టం

కర్నూలు, సెప్టెంబరు 13:

కర్నూలు జిల్లా కరువు రక్కసి చేతిలో బాగా పతితమైపోయి రైతులు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి నష్టపోయారు.

కర్నూలు జిలా అనగానే కరువు జిల్లాగా గుర్తుకు వస్తుంది ప్రతి ఒక్కరికీ. గత 20 సం. లలో ఈ జిలాలో 13 సార్లు కరువు వచ్చింది.

ముందే వెనుకబడ్డ ఈ రాయలసీమ జిల్లాలో ముందు సరియైన వర్షాలు కురియడం వల్ల ఎంతో ఖర్చు చేసి విత్తనాలు నాటడం వల్ల రైతు విత్తనాలకు, ఎరువులకు ఖర్చు పెట్టారు. ఆగస్టులో వర్షం పూర్తిగా రానందువల్ల కొన్ని కోట్లు నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడ్డది.

దేశానికి వెన్నెముకలైన రైతులను వెంటనే ఆదుకొని వారి కష్టనష్టాలు కాపాడవలసిన బాధ్యత మన ప్రభుత్వం పై గలదని వేరే చెప్పనక్కరలేదు.

ఇలా కరువులు వచ్చినప్పుడు రోడు, చెరువులు, కుంటలు, [illegible] తవ్వించి ప్రజలను రైతులకూలీలను ప్రభుత్వం వెంటనే ఆదుకుంటే తప్ప నారికి పూట గడవడమే గగనం అవుతుంది.

ఒక్క కర్నూలు జిల్లాలోనే రైతులు సుమారు 50 కోట్లు ఖర్చుపెట్టి పుంటారని అంచనా. పశువులకు మేత, మారుమూలగ్రామాలకు నిత్యావసర వస్తువులు, వీరు లేనిచోట బోరింగులు కరువు పనులు వెంటనే చేపట్టేందుకు తమ యంత్రాంగాన్ని కలెక్టరులప్పుడే సమాయత్తపరచడం చాలా సంతోషం.

అకుంఠిత దీక్షతో అనేక గ్రామాలు సందర్శించి కరువు పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టరు శ్రీ ముని రత్నం ప్రభుత్వాన్ని కోరడం ఎంతో సంతోషం.

జిల్లాలో 14 లక్షల ఎకరాలు సాగుఖర్చు చేసే అందులో 11 లక్షల ఎకరాల పంట గడిపోయినదని, అందుకే వెంటనే రైతులు, రైతుకూలీలను ఆదుకునేందుకు రు 11 కోట్ల

(9-వ పేజీ చూడుడు)

కర్నూలు జిల్లా ద్రోణాచలం తాలూకాలో ఎండిపోయి ఎందుకూ పనికిరాని వేరుశనగపంట.

కలైడోస్కోప్

దారిమళ్ళింపుకు ఋణసహాయం

అడుగుతున్నానని అపార్థం చేసుకోకండి! ఇంట్లో వర్షపునీరు నిలిచింది. దాన్ని దారి మళ్ళించడానికి ....

షేక్ కుటుంబ సభ్యులకు రాజీవ్ పరామర్శ

శ్రీనగర్, సెప్టెంబరు 13:

షేక్ అబ్దుల్లా కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించడానికి పార్లమెంట్ సభ్యుడు శ్రీ రాజీవ్‌గాంధీ, ఆయన భార్య శ్రీమతి సోనియాగాంధీ ఇక్కడికి విమానంలో వచ్చారు. ఓదార్చబడవలసిన కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా కుమారుడు డా. ఫరూక్ అబ్దుల్లా భార్యతో కలిసి స్వయంగా విమానాశ్రయానికివచ్చి రాజీవ్ దంపతులకు స్వాగతం చెప్పారు. ఆ తరువాత వారంతా షేక్ ఇంటికి వెళ్ళారు.

కట్నానికి బలైన మరో అబల గాథ

జలంధర్, సెప్టెంబర్ 13:

వీణాకుమారి గత 5 వ తేదీన అదివారంనాడు మధ్యాహ్నం 2 గంటలకు తలిదండ్రుల ఇల్లు విడిచివెళ్ళింది. నాలుగు రోజులపాటు చండీగఢ్‌లోను, జలంధర్‌లోను బంధువుల వివాహాలకు హాజరైంది. తరువాత అమృత్‌సర్‌లోని దర్శనద్వారకు బయలుదేరింది. సాయంత్రం 5.30 కి ఇంటికి చేరింది. మరి కొద్ది గంటలలోనే ఆమె మరణించింది. అంటే కట్నాల పిశాచానికి ఆమె బలి అయిందన్నమాట.

కుమార్తె వివాహ జీవితం అంతసుఖవంతంగాలేదని, అత్తవారింట ఏదో విధంగా కాలం వెళ్ళదీస్తోందని వీణా కుమారి తలిదండ్రులకు తెలుసు. ఆమె వారిపెద్ద బిడ్డ. మొదట్లో తనకష్టాలు తలిదండ్రులకు తెలియకుండా దాచాలని వీణ ఎంతో ప్రయత్నించింది. రెండునెలల క్రితం తల్లిదండ్రులు సదిగిరు. 5000 తినుకురమ్మని ఆమె భర్త రాజ్‌కుమార్ మెహతా పుట్టింటికి వంపించడంతో ఆమె తల్లిదండ్రులకు విషయం తెలిసిపోయింది.

గత జనవరిలో ఆమె ఆడబిడ్డను కన్నప్పటినుంచీ ఆమె కష్టాలు అధికం అయినాయి. ఆడ పిల్లను కన్నందుకు ఆమె అత్తమామలు అసంతృప్తి చెందారు. "మీ అమ్మాయి కావాలని ఆడబిడ్డను కని మాకు అన్యాయం చేశారు" అని రాజ్‌కుమార్ అత్తమామలతో అన్నాడు.

ఇంట్లో ఆమెను అంతా ఇంటి పని మనిషిగా చూచేవారు. సూటిపోటి మాటలతో వేధించేవారు. కొట్టేవారు, అత్త, మామ, వలుగురు మరదలు, ఒక 28 ఎండ్ల మరదలు ఉన్న కుటుంబంలో తెల్లవారిలేస్తే రాత్రి ప్రొద్దుపోయేదాక ఎతెరిపిలేని కాకిడి చేయాల్సి వచ్చేది. వీణ వీటన్నింటినీ సహించింది. తనకన్నా ముందే అతనింకో అమ్మాయిని చేసుకున్నాడని తెలిసినా ఆమె ఏమీ అనకుండా సహించింది. వీణ తలిదండ్రులుకూడా కూతురు పెండ్లి అయాక ఆ విషయం తెలుసుకుని బాధపడ్డారు. ఇంటెడు పని ఎవడుచేస్తారనే ఉద్దేశంతో వీణను పుట్టింటికి పోనిచ్చేవారు కాదు. అయితే పురిటికి మాత్రం పుట్టింటికి వంపారు. వీణ ప్రసవించి ఆడపిల్లను కన్న 20 రోజులకే రాజ్‌కుమార్ ఆత్మహత్యకు ఫోన్‌చేసి తాను ఒక ప్రమాదంలో గాయపడ్డానని వెంటనే భార్యను వంపమని కోరాడు. కూతురిని వెంటపెట్టుకుని వీణ తల్లి వెళ్ళింది. అక్కడ చూస్తే అల్లుడు చేతి వ్రేలికి మాత్రం కర్ర కట్టుకుని కాళ్లకేవచిమాచుకుంటున్నాడు.

గతవారం జలంధర్‌లో బంధువుల ఇంట్లో పెళ్ళికి వీణ వెళ్లనప్పుడు తన సగలేవీ తీసుకు వెళ్లలేదు. తలి ఆ విషయం అడిగితే పెళ్లినాడు తమకేమీ విద్యాల వారు పెట్టలేదన్న వెనుకటి ఆ తగాదా నాటిని కాపేసిందని చెప్పింది. ఇలా ఎన్నో బాధలు అనుభవిస్తున్న వీణ ఎలాగో కాలంగడుపుతోంది. హఠాత్తుగా వీణ మరణించిందని రాజ్‌కుమార్ పోనుచేసి గత ఆదివారం అత్తమామలకుతెలియ చేశాడు. ఇప్పుడు ఆ విషయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌ను, అతని తల్లిని అరెస్టు చేశారు. ఇదంతా పొగాలు వారు ఇది హత్యఅని అనుమానించి ఆ ఇంటిముందు విగ్రహాలు [illegible], గోడలమీద విగ్రహాలు [illegible] చేశారు. దానితో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

వీణ, ఆమె భర్త కాశ్మీర్‌కి హనీమూన్ వెళ్ళినప్పుడు తీయించుకున్న ఫోటో.

నేడే కాశ్మీర్ కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారం

శ్రీనగర్, సెప్టెంబరు 13:

11 మంది మంత్రులతో జమ్మూ కాశ్మీర్ కొత్త మంత్రివర్గం రేపు ఉదయం ప్రమాణస్వీకారం చేస్తుంది. ఇందరు తమ సాధారణ మంత్రులు లేదా ఉపముఖ్యమంత్రులు వస్తారని ఎక్కువమంది యువకులే వుంటారని తెలుస్తోంది.

మహారాష్ట్ర పోలీసులకు జీతాల పెంచింపు

బొంబాయి, సెప్టెంబరు 13

మహారాష్ట్రలో పోలీసు కానిస్టేబుళ్లకు అలవెన్సులు పెంచుతున్నట్లు ప్రమోషన్ అవకాశాలు అధికం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బాబాసాహెబ్ భోసలే శాసనసభలో ప్రకటించారు. దీనివల్ల ఆదనంగా రు. 1.95 కోట్లు ఖర్చవుతుందని ఆయన చెప్పారు.

నగరంలో కొన్నిచోట విద్యుత్ సరఫరా బంద్

హైదరాబాదు, సెప్టెంబరు 13:

రేపు శనివారంనాడు ఈ క్రింది ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడమవుతుంది విద్యుత్ శక్తి మండలి తెలిపింది.

పరిమైదాన్ అపిడ్స్ ఫారెస్ట్ రోడ్, బూడ్‌బజార్, హుసేన్ టెక్కిలో కొంతభాగం, దీపక్‌సింగ్ కాంపౌండ్, బొగ్గులకుంట, బాంక్‌స్ట్రీట్, కాంబాగలో కొంత భాగం.

పడవ బోల్తా 10 మంది మృతి

బెంగళూరు, సెప్టెంబరు 13

బెల్లారిజిల్లా, బరసిన హట్టి గ్రామం దగ్గర తుంగభద్ర నదిలో పడవబోల్తాపడి 10 మంది గంగపాలయ్యారు.

ప్రమాద సమయంలో పడవలో 15 మంది వున్నారు. ఐదుగురు ఈదుతూ గట్టు చేరారు. తక్కిన పది మంది నీట కొట్టుకొనిపోయారు.

తుఫాను దెబ్బకు 13 మంది మృతి

టోకియో, సెప్టెంబరు 13:

జపాన్‌కు దెంధిన హాన్యూ దీవిలో తుఫాను దెబ్బకు 13 మంది చనిపోయారు. 86 మంది గాయపడ్డారు. మరో 15 మంది జాడ తెలియడంలేదు.

20 వ తేదీన బ్రెజ్నెవ్‌తో ప్రధాని చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:

మాస్కోలో సోవియట్ అధ్యక్షుడు లియోనిడ్ బ్రెజ్నెవ్‌తో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మూడు నాళ్ల చర్చలు జరుపుతారని అధికారికంగా విడుదలయిన కార్యక్రమాన్నిబట్టి తెలుస్తోంది.

శ్రీమతి గాంధీ 20 వ తేదీ మధ్యాహ్నం మాస్కో చేరుకుంటారు. అక్కడికి చేరిన కొద్దిగంటలలోనే ఈ చర్చలు ప్రారంభం అవుతాయి. ఆ మర్నాడు కూడా అవి కొనసాగుతాయి. 22 వ తేదీన రెండు దేశాలమధ్య ఆర్థిక, సాంకేతిక, శాస్త్రరంగాలలో సహకారం పెంపొందించుకోవడానికి సంబంధించిన ఒప్పందాలపై సంతకాలు చేయడంతో ఈ చర్చలు ముగుస్తాయి.

ఆ తదనాడు శ్రీమతిగాంధీ రష్యా యాత్ర వివరాలను తెలియచేస్తూ ఒక సమష్టి ప్రకటన వెలువడవచ్చునని తెలుస్తోంది.

20 వ తేదీన క్రెమ్లిన్‌లో శ్రీమతి గాంధీ గౌరవార్థం సోవియట్ నాయకులు విందుచేస్తారు. 21 వ ప్రసిద్ధిగాంచిన "బోలిషాయ్ థియేటర్"లో మాస్కో పౌరులు శ్రీమతిగాంధీని సన్మానిస్తారు. అనంతరం ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమంలో భారత సోవియట్ కళాకారులు పాల్గొంటారు.

మాస్కోనుంచి బయలుదేరేముందు ప్రధాని విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తారు. సోవియట్ ప్రజలకు టి. వి. సందేశాన్ని రికార్డు చేస్తారు.

23 వ తేదీన శ్రీమతి గాంధీ న్యూ మాస్కో సందర్శిస్తారు. కొస్మోనాట్లకు శిక్షణ ఇచ్చే అక్కడే. భారతీయ కాస్మోనాట్లుకూడా త్వరలో శిక్షణకోసం ఇక్కడికి రానున్నారు. అనంతరం ఆమె టాలిన్‌నగరం వెళ్లి 24 గంటలు గడుపుతారు. తిరుగు ప్రయాణంలో యుగోస్లేవియన్ రాజధాని బెల్‌గ్రేడ్‌లో 24 వ తేదీన కొద్దిసేపు ఆగి 26 వ తేదీన స్వదేశానికి తిరిగి వస్తారు.

శ్రీమతి గాంధీ రష్యా సందర్శించి వస్తూ రెండు దేశాలమధ్య పరస్పర సహకారం గురించి, అంతర్జాతీయ ప్రాధాన్యం గల సమస్యల విషయమై రెండు దేశాలు కలిసి పనిచేయడం గురించి చర్చలు జరుగుతాయి

రక్షణ సామగ్రుల కొనుగోలు విషయం ఏమన్నా ప్రస్తావనకు వస్తుందా అని ప్రశ్నించగా, ఆమెరికా వెళ్లినప్పుడు ఆలాంటి జాతీయ దేనిని ప్రధాని తీసుకు వెళ్ళలేదని, రష్యా వెళ్ళినా అంతేనని ప్రభుత్వ ప్రతినిధి తెలియచేశారు. రెండు దేశాలమధ్య గల సమ్మిళిత సంబంధాలను మరింత బలపరుచుకోవడమే ప్రధాని రష్యా యాత్ర లక్ష్యమన్నారు.

ప్రపంచ పరిస్థితి గురించి, ద్వైపాక్షిక సంబంధాల గురించి, ప్రపంచ శాంతి, నిరాయుధీకరణ గురించి ఆమె బ్రెజ్నెవ్ చర్చించగలరని అన్నారు. ఈచర్చలలో ఆఫ్ఘన్ సమస్య ప్రస్తావనకు వస్తుందా అని అడిగగా, గత దినంలలో శ్రీ బ్రెజ్నెవ్ భారతదేశం వచ్చినప్పుడు ఈ విషయంపై చర్చ జరిగిన సంగతిని ఆయన గుర్తుచేశారు. చర్చల ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలని భారత్ ఆశ్చర్యపడ్డ విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు.

రూపాయి విలువ హెచ్చింపు

బొంబాయి సెప్టెంబరు 13

రిజర్వుబాంకు రూపాయి విలువను పెంచుతూ ఒక ప్రకటన చేసింది. ఇక నుంచి అమ్మకంలేదు. పౌండు స్టెర్లింగుకు రు. 100 అనగా ఒక స్టెర్లింగు కు రు. 16.54పై. కొనుగోలు రేటు స్టెరింగుకు రు. 16.46పై.

ఢిల్లీకి ప్రణబ్ తిరిగి రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ విదేశీ పర్యటన ముంది నేటి ఉదయం యిక్కడకు తిరిగివచ్చారు.

లండన్‌లో జరిగిన కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో శ్రీ ముఖర్జీ పాల్గొన్నారు. టోరంటోలో జరిగిన అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశానికి హాజరయ్యారు.

కాలేజి భవనానికి రెండు ఎకరాల భూమి విరాళం

కర్నూలు, సెప్టెంబరు 13

ఎట్టజంలోని క్రిస్టీ కాలేజికి కొత్త భవనం నిర్మించేందుకు శ్రీ సుబ్బారావు 2 ఎకరాలు ఏడు సెంట్లభూమి విరాళంగా ఇచ్చారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. లక్ష్మణస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ కళాశాల 1972 లో స్థాపించబడింది. పాతభవనంలో వసతి కొరవడ్డం లేనందువల్ల జి.ఎస్.సి. కోర్సు ప్రవేశ పెట్టలేదని, ఇందువల్ల విద్యార్థినీ విద్యార్థులు నీట్లు దొరకక నానా అగచాట్లు పడుతున్నారన్నారు.

శ్రీ సుబ్బారావుగారి పుణ్యమా అని కళాశాలకు కొత్త భవనం నిర్మించి అందులో ఎక్కువ తరగతులు నిర్వహించవచ్చునని ఆయన అన్నారు. (కం)

బి. జె. పి. నిరసన

(1-వ పేజీ తరువాయి)

మరి బి. జె. పి పేర్కొంది.

ఆకాశవాణి, దూరదర్శన్ ప్రభుత్వ పక్షపాతం చూపిస్తున్నవి. వార్తా పత్రికలు మాత్రమే నిష్పక్షపాతంగా దేశంలో వ్యవహరిస్తున్నవి. ఎమర్జెన్సీ సందేహమూలేదని, భాగల్పూరు అల్లరి ఉదంతం, బీహార్ జైళ్ళ పరిస్థితి, బొంబాయి, బెంగుళూరు, హైదరాబాదులో నీ మెంట్ కుంభకోణంలో నాటలో ప్రెస్ పాత్ర లమోమనని బి. జె. పి. తెలిపింది.

ఏధాన పరిశీలకు నక్కులు శ్రీ వి. రామారావు, (శ్రీ మతి కిముద్ బిశ్వాస్, బి. జె. పి. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎ. పరేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎర్రం బాలిరెడ్డి, పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు శ్రీమతి ఎ. శశంకరి రెడ్డి, పట్టణ భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు డాక్టరు భగవంతరావు ప్రభృతులు ఈ విజ్ఞప్తి కాన్పి గవర్నర్‌కు అందజేశారు.

ఈ రేగింపులో సుమారు 500 మంది జనతాయువ మోర్చా పార్టీ మహిళా విభాగకార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, సెప్టెంబరు 13:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

తియ్యం :	
మహారి పాతవి	రు. 330.00
పాండారు పాతవి	రు. 340.00
హంస పాతవి	రు. 245.00
హంస కొత్తవి	రు. 230.00
సోదుమణి బస్తి	రు. 285.00
పెసలు	రు. 290.00
జొన్నలు తెల్లని	రు. 230.00
పచ్చని	రు 150.00
మొక్క జొన్నలు లోకలి	రు. 150.00
రాగులు	రు. 115.00
పల్లీలు	రు. 130.00
మిర్చి మేలిరకం	రు. 970.00
బోల్టుకి	రు. 825.00
వనుపు కొమ్ములు	
బొటివి	రు. 460.00
పొడుగువి	రు. 385.00
వల్లిపాయలు	రు. 120.00
చింతపండు	రు. 500.00
చింతపండు	రు. 900.00
బెల్లం	
ఆనకాపల్లి రకం	రు. 260.00
విజాగాపాటం రకం	రు. 160.00

10 కిలోల కూరగాయల ధరలు:

సికింద్రాబాదు—

బంగాళాదుంపలు	రు. 12.00
టమాటోలు	రు. 16.00
బెండకాయలు	రు. 13.00
వంకాయలు	రు. 9.00
పచ్చిమిర్చి	రు. 9.00

మీరాలం మండి :

బంగాళాదుంపలు	రు. 11.50
టమాటోలు	రు. 13.50
బెండకాయలు	రు. 13.50
వంకాయలు	రు. 15.50
పచ్చిమిర్చి	రు. 12.50

బేగంబజార్ మార్కెట్‌లో ధరలు :

పచ్చి అరటిపళ్ళు డజను	రు. 26.00
మోసంబి 100	రు. 30.00
ఆపిల్ 100	
రాయల్ డెలిషస్	రు. 150.00
రాయల్ సిమ్లా	రు. 100.00

ద్రాక్ష కె.జి.అనాబ్‌షాహి రు. 5.00

రాష్ట్ర నాయకత్వ సమస్యపై అధిష్ఠానవర్గం కీలక చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13:

రాష్ట్ర రాజకీయ పరిస్థితి గురించి న్యూఢిల్లీలో చర్చలు కీలక దశకు చేరుకున్నట్లు ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) పార్టీని, ప్రభుత్వాన్ని పటిష్టం చేయడానికి, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల ఉమ్మడి సవాలును ఎదుర్కొడానికి, రాష్ట్ర నాయకులతో సమాలోచనలు పూర్తి చేసిన పిదప, ప్రధాన మంత్రి ఒక వ్యూహాన్ని రూపొందించగలరని ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది.

రాష్ట్ర నాయకత్వాన్ని మార్చవలసిన అవసరం వుందా లేదా అనే విషయమై ప్రధాని త్వరలోనే ఒక నిర్ణయం గైకొనగలరని చెబుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ వ్యవహారాలు చూస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ విదేశ పర్యటన ముగించుకొని న్యూఢిల్లీ తిరిగి వచ్చారు. చిన్న మొన్న ప్రధానితో మంతనాలు సాగించిన రాష్ట్ర నాయకులు సోమవారం శ్రీ ప్రణబ్ ముఖర్జీని కల్సుకొని తమ అభిప్రాయాలను వివేదించగలరని అంటున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్, ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ సి. దాస్, అనేకమంది రాష్ట్రమంత్రులు, లెజిస్లేటరు ఇప్పుడు ఢిల్లీలోనే వున్నారు.

ఢిల్లీలో ఏమి జరుగుతుందోనని ఇక్కడ పలువురు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

అయితే శ్రీ పి. వి. నరసింహారావు ప్రసుతి తడబాటంలో రాష్ట్ర నాయకత్వాన్ని మార్చడంవల్ల సుముఖంగా లేదని ఆయన సన్నిహితులు అంటున్నారు. కొన్నిరోజులక్రితం ఆంధ్ర ప్రదేశ్ నాయకత్వం గురించి అధిష్ఠానవర్గంలో చర్చకు వచ్చినప్పుడు, నాయకత్వం మార్చునకు శ్రీ నరసింహారావు విముఖత వ్యక్తపరిచారని, అనవసరమయితే రాష్ట్రంలో ఎన్నికల బాధ్యతను తాము స్వీకరించగలమని ఆయన చెప్పారని, ఇక్కడ వదంతులు విస్తారంగా వినిపిస్తున్నాయి.

రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) లోని అసమ్మతివర్గం ఎన్నికలలో ప్రతిపక్షాలనాలును శ్రీ పెంకట్రామ్ ఎదుర్కోజాలరని కాపున ఆయనను తొలగించాలని పట్టుపడుతున్నది. ఈ వాదాన్ని బలపరచే వారందరూ రెడ్డిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డికి మద్దతు ఇస్తున్నారు.

మంత్రి శ్రీ జనార్దనరెడ్డి కొనసాగిన సభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే న్యూఢిల్లీ వెళ్ళారు. సుమారు వారంరోజుల అయిన అక్కడనే వున్నారు. శ్రీ జనార్దనరెడ్డికి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ప్రధాని అంతరంగిక సలహాదారులు శ్రీ ఆర్. కె. ధావన్, శ్రీ పి. సి. అలెగ్జాండర్‌ల మద్దతు వుందని అంటున్నారు. అయితే వీరెవరూ తమకు తాముగా శ్రీమతి గాంధీకి సలహా యివ్వజాలరు. వారి సలహా శ్రీమతి గాంధీ అడిగినప్పుడు శ్రీ జనార్దనరెడ్డి పేరు ప్రతిపాదించడానికి వీరు సాహసించగలరని చెప్పబడుతున్నది. అంతేగాక శ్రీ జనార్దనరెడ్డిని సమర్థిస్తున్న పార్లమెంటు సభ్యులకూడా కొంతమంది లేకపోలేదు.

ఇటీవల ప్రధానమంత్రి రాష్ట్ర నాయకత్వం మార్పుగురించి రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యుల అభిప్రాయాన్ని తెల్సుకున్నప్పుడు, అధిక సంఖ్యాకులు మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యుడైన శ్రీ కె. విజయభాస్కరరెడ్డి పేరు సూచించినట్లు చెబుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ అధికారంలోకి వచ్చి 6 నెలలు కూడా కాలేదని, ఇప్పుడు నాయకత్వాన్ని మారిస్తే పార్టీ నష్టపోవలసి వస్తుందని, శ్రీమతి గాంధీ తిరిగి నాయకత్వాలను మారుస్తున్నారనే ప్రతికూల వాదన బలపడగలదని ముఖ్యమంత్రి సన్నిహితులు అంటున్నారు.

శ్రీ వెంకట్రామ్ పదవిని స్వీకరించాక బడ్జెట్ సమావేశంలో సహా రెండు పర్యాయాలు శాసనసభ సమావేశాలు నిర్వహించారని, వివిధ జిల్లాల పరిస్థితులను సమీక్షించి చేసిన ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఆయనకు ఇంకా వ్యవధి యివ్వాలని ఆయన మద్దతు దారులు అంటున్నారు.

తెలుగు దేశం పార్టీతో శ్రీ వెంకట్రామ్‌కు లోపాయికారి సంబంధాలు వున్నాయని ఆయన వ్యతిరేకులు ప్రధానికి ఫిర్యాదు చేశారు. తెలుగు దేశం పార్టీ నాయకుడు శ్రీ ఎన్. టి. రామారావు అల్లుడు శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగడాన్ని వారు ఉదాహరణగా చెబుతున్నారు.

అయితే శ్రీ వెంకట్రామ్ తొలి మంత్రివర్గ జాబితాను అధిష్ఠాన వర్గం ఖరారు చేసిందని, పైగా శ్రీ చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ (ఐ) పార్టీ పట్లనే విధేయులుగా వున్నారని ముఖ్యమంత్రి మద్దతుదారులు వాదిస్తున్నారు. రాజకీయ ఎత్తుగడలతో శ్రీ వెంకట్రామ్‌ను పదవిచ్యుతుణ్ణి చేయడానికి, తెలుగుదేశం పార్టీని పెద్ద బూచిగా అనవసరంగా వర్గం చిత్రిస్తున్నదేగాని, కాంగ్రెస్ (ఐ) పార్టీతో దీటు కాగల శక్తి, ప్రజాబలం ఆ పార్టీకి లేదని ముఖ్యమంత్రి మద్దతుదారులు చెబుతున్నారు.

ఏదేమైనప్పటికీ రాష్ట్రం ఇప్పుడు ఎదుర్కొంటున్న తీవ్రదుర్భిక్ష పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తే నాయకత్వం మార్పు అంటూ సంతనాలు పాగిస్తున్నవారేజీని రాష్ట్ర రాజధానిలో వలపురికి తగవడంపు కలిగినున్నది.

రాష్ట్ర రాజకీయాలను కేంద్రం ఇంత హేళన చేస్తే ముఖ్యమంత్రికిగాని, మంత్రులకుగాని అధికార యంత్రాంగంపై పట్టు వుండదని, దానివల్ల అధికార పార్టీకి చెరువు కలగడమేగాక, అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడగలవని పరిశీలకులు చెబుతున్నారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమాల్లో పాలు పంచుకోవలసిన రాష్ట్ర నాయకులంతా ఢిల్లీ పదుగెత్తడం వల్ల కూడా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధిష్ఠాన వర్గం నుండి పిలుపు వచ్చిన వారు, రాని వారు కూడా న్యూఢిల్లీ వెళ్ళారు. బొటుపెట్టి పిలిచే దేమిటనే ధోరణిలో వారంతా వరుగెత్తారని, కొందరు విమర్శించారు.

కాంగ్రెస్ (ఐ) అధిష్ఠాన వర్గం ఇప్పుడుతీసుకు వేనిర్ణయం ప్రభావం మున్ముందు ఎన్నికలపై పడగలదని అంటున్నారు.

హిందూపురంతాలూకా హరిజన కాంగ్రెస్ (ఐ) మహాసభ

హిందూపురం, సెప్టెంబరు 13

ఇందిరా మున్సిపల్ పార్కు ఆవరణలో తాలూకా హరిజన కాంగ్రెస్ (ఐ) మహాసభ జరిగింది. అంతకు ముందు సరస్వతి టాకీసు ఆవరణలో ప్రతినిధుల సమావేశం జరిగింది. తాలూకా హరిజన కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ హెచ్. లింగప్ప సమావేశానికి అధ్యక్షత వహించారు.

పట్టణ యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ ఇ. ఆదిమూర్తి ఈ సమావేశాన్ని ప్రారంభించారు. మాజీ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి (ఎం. ఎల్. సి.), హరిజన నాయకుడు శ్రీ అప్పరాజెర్లపు చెన్నప్ప, పట్టణ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ కె. అనంతరామయ్య, పాల్కీకి సర్దార్ శ్రీ వై. వడ్లాండప్ప, శ్రీ కవళంకర్, శ్రీ పెద్దకలి తిదికడలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మధ్యాహ్నం ప్రతినిధులు కాంగ్రెస్ (ఐ) పతాకాన్ని చేతబూని పురవీధులలో ఊరేగింపు జరిపారు.

సాయంత్రం శ్రీ కె. అనంతరామయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. మాజీమంత్రి మహిళా విభాగం కన్వీనరు శ్రీమతి ఎం. లక్ష్మీదేవి, కౌన్సిలర్లు శ్రీ ఎ. వెంకటప్ప తిదికడలు మాట్లాడారు. హరిజన కాంగ్రెసు (ఐ) కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ నరసింహులు వందన సమర్పణ చేశారు.

అనంతపురంజిల్లా కరువు ప్రాంతంగా ప్రకటనకై వినతి

అనంతపురం, సెప్టెంబరు 13

అనంతపురంజిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా ఈ జిల్లాను జమ ప్రాంతంగా ప్రకటించాలని జనతాపార్టీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. రామచంద్రరావు, జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ కె. చిదంబరరెడ్డి రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా అంతటా తాము పర్యటించామని, జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్నదని వారు విలేకరుల సమావేశంలో చెప్పారు. వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయాయని, వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. చెక్కు గ్రామాలలో మంచినీటి ఎద్దడి కూడా ఏర్పడిందని వారు తెలిపారు. వెంటనే దుర్భిక్ష సహాయచర్యలు చేపట్టాలని వారు కోరారు. (వి)

అధికారిక వీడ్కోలు

అర్లగడ్డ, సెప్టెంబరు 13:

ఎం. వి. ఎగర్ మండల విద్యా విస్తరణాధికారి శ్రీ కె. రాజేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం జరిగింది. ఆయన స్థానానికి వచ్చిన శ్రీ వి. నారాయణ సభకు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. లక్ష్మయ్య ప్రార్థన గీతం ఆలపించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ టి. శ్రీనివాసులు స్వాగతం చెప్పారు.

సమితి ఉపవిద్యా పర్యవేక్షణాధికారి శ్రీ పి. సుబ్బయ్య, మండలాధ్యక్షుడు సర్పంచ్ శ్రీ రామారెడ్డి, శ్రీ టి. శ్రీనివాసరావు, శ్రీ రాజేశ్వరరావు సేవలను కొనియాడారు. (కం)

అరబ్ ఎమిరేట్స్‌లో భారత్‌చే సిగరెట్ ఫ్యాక్టరీ స్థాపన

అబుదాబి, సెప్టెంబరు 13

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో భారతి ఒక సిగరెట్ ఫ్యాక్టరీ నెలకొల్పుతుందనిఅబుదాబిలో పర్యటిస్తున్న భారత విదేశ వాణిజ్య సంస్థ ప్రతినిధి బృందంనాయకుడు శ్రీ వి. రామచంద్రయ్య ఇక్కడ చెప్పారు.

రైలు పట్టాలు తప్పి 6 గురికి గాయాలు

కలకత్తా, సెప్టెంబరు 13

అహమదాబాదు—కిట్వా స్టేషన్ వద్ద రైలు కిట్వా లోకోషెడ్ సమీపాన పట్టాలు తప్పగా 6 గురు గాయపడ్డారు. వారిలో గార్డు ప్రయివరు వున్నారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమహిళా విభాగ కన్వీనరు శ్రీమతి యం. లక్ష్మీదేవిగారు, యం. యల్. సి. (మాజీ మంత్రిణి) అనంతపురం విచ్చేసినపుడు అనంతపురం అనంతజ్యోతి మహిళా ఫెడరేషన్ వారి అధ్వర్యంన అధ్యక్షురాలు శ్రీమతి కట్టా కళావతిగారు శ్రీమతి లక్ష్మీదేవిగారిని సత్కరించుచున్న దృశ్యం.

అనంతపురంలో ఎం. లక్ష్మీదేవికి సన్మానం

అనంతపురం, సెప్టెంబరు 13

రాష్ట్ర కాంగ్రెసు (ఐ) మహిళా విభాగం కన్వీనరు శ్రీమతి ఎం. లక్ష్మీదేవి (ఎం. ఎల్. సి) ఇక్కడకు వచ్చిన సందర్భం అనంతజ్యోతి మహిళా సమాఖ్య వారు ఆమెను సత్కరించారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఎస్. ఫక్రుద్దీన్ సభకు అధ్యక్షతవహించారు.

మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కట్టా కళావతమ్మ ఆమెకు దుశ్శాలువాకప్పి సత్కరించారు. సరోజిని మహిళామండలి, బాలాజి యువతి మండలి, మారుతి మహిళా మండలి, అభ్యుదయ మహిళా మండలి వారు శ్రీమతి లక్ష్మీదేవికి పూలమాలలు వేశారు.

తనకు జరిగిన సన్మానానికి ఆమె సమాధానమిస్తూ అన్ని రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎస్. ఆదినారాయణ, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ టి. చెన్నప్ప, శ్రీమతి వజ్రమ్మ, బి. శశంకతిమ్మజి, పార్వతిమ్మ ప్రసంగించారు.

ప్రభుత్వ ప్రధాన సచేతక్ శ్రీ బి. టి. ఎల్. ఎన్. బోదరి మాట్లాడుతూ ఈ జిల్లాను జమ ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. కొద్దికాలం క్రితం రిజర్వాయరు పూడిక చేపించడానికి కోటి రూపాయలు ఇచ్చామని, పుట్టకపుపు ప్రాజెక్టుకు మూడుస్థర కోట్ల రూపాయలు ఇస్తామని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీమతి సత్కరించాలని వందన సమర్పణ చేశారు. (వి)

అనంతపురంజిల్లా కరువు ప్రాంతంగా ప్రకటనకై వినతి

అనంతపురం, సెప్టెంబరు 13

అనంతపురంజిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా ఈ జిల్లాను జమ ప్రాంతంగా ప్రకటించాలని జనతాపార్టీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. రామచంద్రరావు, జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ కె. చిదంబరరెడ్డి రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా అంతటా తాము పర్యటించామని, జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్నదని వారు విలేకరుల సమావేశంలో చెప్పారు. వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయాయని, వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు. చెక్కు గ్రామాలలో మంచినీటి ఎద్దడి కూడా ఏర్పడిందని వారు తెలిపారు. వెంటనే దుర్భిక్ష సహాయచర్యలు చేపట్టాలని వారు కోరారు. (వి)

ఫిలిం సెన్సార్ నిబంధనలను గట్టిగా పాటించాలి: సాల్వే

బొంబాయి, సెప్టెంబరు 13

ఫిలిం సెన్సార్ విషయంలో మార్గదర్శక సూత్రాలను ముమ్మరంగా పెట్టి, నేరాలు తప్పకుండా పాటించాలని రేడియో సమాచార సహాయమంత్రి శ్రీ సాల్వే ఫిలిం పరిశ్రమను కోరాడు.

మంత్రిగా బియమితులయిన పదవర్యంగా ఫిలిం నిర్మాతలమండలి ఏర్పాటు చేసిన అభినందనసభలో మాట్లాడుతూ సినీ ప్రేక్షకులు ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు దురదృష్టవశాత్తూ అవమర్యాదలు పడినిటీ పోస్టరు గురించి తమకాలకు ఫిర్యాదులు చేస్తున్నారని చెప్పారు. మార్గదర్శక సూత్రాలు సినీకళకు భంగం కలిగించవని, కళాకారుని ఉత్సాహాన్ని నిరోధించవని వ్యక్తం చేశాడు

ఆవ ప్రకటనా స్వేచ్ఛ పెత్రికలకు వేయరాదని, దానిని క్రమ పద్ధతిలో పెట్టాలని ఇతరుల స్వేచ్ఛకు అడ్డంకి కలుగ నివ్వరాదని శ్రీ సాల్వే చెప్పారు. సెన్సార్‌షిప్‌కు ఇదొకటే కారణమన్నారు. సినిమాలు చాలా శక్తివంతమయిన ప్రసార సాధనాలుగా పర్యవసించారు. కేవలం వినోదమే లక్ష్యంకారాదని, ప్రజలను విద్యావంతులుగా కూడా చేయాలని సూచించారు.

బీహార్ ప్రెస్ బిల్లుపై గొడవ అర్థం లేనిదని అన్నారు. మొదట్లో తాము కూడా ఈ బిల్లు పత్రికా స్వేచ్ఛకు భంగకరమని భావించామని, అయితే కజస్మృతికి బిల్లు ద్వారా అదనంగా చేర్చబడిన సెక్షన్‌ను స్వయంగా రెండుసార్లు పరిశీలించి అందులో తప్పేమీ తోచలేదన్నారు. న్యాయవాదులు కూడా ఈ బిల్లు మంత్రులు ఇతర నాయకుల తప్పులను బయట పడనివ్వకుండా కాపాడబోదని అయితే పౌర వ్యక్తిగత జీవితంలో అనుభవించే స్వేచ్ఛను భంగ పరచబడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తోందని భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఢిల్లీలో పత్రికా రచయితల సంస్థలతో తాము సంప్రతిస్తామన్నారు. వారు ఇందుకు సుముఖంగా వున్నట్లు తాము ఆశిస్తున్నామన్నారు.

ఫిలిం పరిశ్రమ హేతుబద్ధమయిన రక్షణను ఏర్పాటు చేసుకోవాలని, ప్రేక్షకులు సినీ హీరోలు నిజ జీవితంలో కూడా హీరోలు కావాలని ఆశించడం సహజమని చెప్పారు. ఫిలిం పరిశ్రమపై పన్నుల భారం విమర్శకు విరాధారమన్నారు. అసలు ఈ పరిశ్రమ పరిణామం సంపుటితం కాలేదని చెప్పారు. శ్రీయుతులు దిలీప్ కుమార్, రామానంత సాగర్ బి.ఆర్. చోప్రా, జి.పి. సిప్పీ, గుల్జార్‌రాయ్ ప్రసంగించారు.

మెదక్ జిల్లాగ్రామాలలో మంచినీటికటకట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13:

తెలంగాణాలో వర్షాభావ ఉధృతంగా కొనసాగవలసిన సెప్టెంబర్ నెలలో కూడా మెదక్ జిల్లా గ్రామాలలో మంచినీటికి కూడా ఇంకా కటకటగానే వుంది. పంగారెడ్డి ఆందోళన చెరువులలో ఇంకా తగినన్ని నీరు రాలేదు.

దుబ్బాక, సిద్దిపేట తాలూకాలలోని ప్రతి గ్రామం చెరువులో నీరు చేరవలసిందేనని మత్స్యశాఖ నిర్ణయించినది. కాని చెరువులలో నీరులేక కేవలం 30 గ్రామాలలోనే చేపపిలలు వేశారు. కాని అవి కూడా చనిపోయేట్లు వున్నాయి.

జిల్లాలోని పలుప్రాంతాలలో 400 మిల్లీమీటర్ల మేరకు వర్షపాతం సమోద్దెవస్తుటికీ, చెరువులు, బావులలో నీటి మట్టం పెరగలేదు. వర్షపునీరు కాలువల ద్వారా వెళ్లిపోవడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. అలాకాకుండా ఆ నీరు భూమిలోకి ఇంకితే బావులలో నీటి మట్టం పెరుగుతుంది. దీనికోసం చెక్ డాములు, చెరువులు విస్తృత పథకంలో తప్పనిసరి అని ముఖ్యమంత్రి శనివారం అధికారులకు సూచించారు.

జిల్లాలో మంజీరానది పారుతున్నా, దానిపై సింగూరు, నిజాంసాగర్ డాములు వున్నా, వాటివల్ల మెదక్ జిల్లాలోని ఒక అంగుళం భూమికూడా తడవదు. కేవలం బావులపైనే ఆధారపడాలంటే ఏ ఏడాది కా ఏడాది వర్షపాతంతో గడ్డంలో పాటు బావులు వంట్ల పెరగడంతో బావుల నీటిమట్టం ఏ ఏడాది కాఏడాది 'నానాటికీ తీసికట్టు నాగంబొట్లు'వందంగా పడిపోతున్నది.

అనేక గ్రామాలలో భూమి తడిసే వర్షమే పడిందని, భూమి దాహంకూడా తీరనందువల్ల పశుగ్రాసంకూడా పెరగడం కష్టమని రైతులు ఆందోళన పడుతున్నారు.

మంచినీటి సరఫరా పరిస్థితికూడా అంతంతే మాత్రంగానే వుంది. బావులు 20 ఏళ్ళ క్రితం చేపట్టిన రక్షిత నీటి సరఫరా పథకాలు ఇంకా అసంపూర్తిగా మిగిలిపోయాయి.

జహీరాబాద్, సదాశివపేట, వారాయణ్‌ఖేడ్, జోగిపేట, దుబ్బాక, సిద్దిపేట తాలూకాలలో గొట్టపు బావులు ఎంత లోతు తవ్వినా నీరు పడబంలేదు.

గ్రామీణ నీటిసరఫరాశాఖ అధికారులు ఇష్టం వచ్చినచోట గుర్తుయంత్రాలతో బావులు తవ్వడంవల్ల భూమిలో మండిపడుతున్నదని బావులు చెడిపోతున్నాయని శాసనసభ్యులు ముఖ్యమంత్రికి ఫిర్యాదుచేశారు. ఉప్పుబావి వ్రక్కినే బోర్ వేయడంతో ఉప్పునీరు పడుతున్నది. సర్పంచ్‌లను గ్రామస్థులను కాదని బోర్ వేయడంవల్ల ఒకే బోర్ బావికి రు 10 వేల నష్టం వస్తున్నదని వారు అన్నారు.

జనరేటర్లను వేరేగావచ్చి, ఎక్కడ నీరువస్తుందో గ్రామస్థులను లెక్కించకుండా నిర్ధారించడంవల్ల ఆ బోర్ బావులలో నీరువచ్చేదే ఏర్పాడులు వస్తున్నాయి.

జిల్లాలోని మొత్తం 1265 గ్రామాలలో గ్రామానికి ఒక గొట్టపు బావి చొప్పున మరో 1265 బావులు తవ్వడానికి దాదాపు కోటిన్నర రూపాయలు అవసరమని అంచనా. దాదాపు మరో 2000 గొట్టపు బావులు వేయడానికి ప్రభుత్వం సంసిద్ధత ప్రకటించింది జిల్లాలో ప్రస్తుతం 2886 గొట్టపు బావులుండగా వాటిలో 256 బావులు పనికి రాకుండా చెడిపోయాయి.

నర్సాపూర్ తాలూకాలో మంజీరానది వొడ్డున లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పెడితే 80 గ్రామాలకు త్రాగునీరు లభించగలదని శాసన సభ్యుడు శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ లిఫ్ట్ పథకాలవల్ల పరిసరాల చెరువులకు నీరు పంపి 800 ఎకరాలు సాగు చేయవచ్చని ఆయన అన్నారు.

చెరువులలో నీరులేక నర్సాపూర్ తాలూకా గుమ్మడిదల వద్ద 80 బావుల కింద పంట ఎండిపోయిందని, మొక్కజొన్నపంట చేతికందకుండా పోయిందని ఆయన చెప్పారు.

పార్లమెంట్‌లో 'జీరో అవర్' రద్దుకు ప్రతిపాటన: వాజ్‌పేయ్ హెచ్చరిక

విజయవాడ, సెప్టెంబరు 13

పార్లమెంటులో 'జీరోఅవర్'ను రద్దు చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు ప్రతిఘటిస్తాయని జి. జె. పి. అధ్యక్షులు శ్రీ వాజ్‌పేయి హెచ్చరించారు.

నేటి ఉదయం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు ప్రశ్నోత్తరాలకు దర్పణంగానే కొనసాగాలని, ప్రజల ఆగ్రహాన్ని విస్పష్టపరచు పార్లమెంటు ప్రతిబింబించాలని ఆయన అన్నారు.

'జీరో అవర్' మన దేశమే పార్లమెంటులో సృష్టించుకున్నట్టిదని, పార్లమెంటు చర్చించే సమాజం కాదని, అయితే ఆర్థిక, సాంఘిక మార్పుగతిని త్వరితంచేసే సాధనమని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

పార్లమెంటు సమావేశ కాలాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంపట్ల ఆయన తమ ఆందోళనను వెల్లడించారు. శాసనాలను, వోట్-ఆన్-అకౌంట్సును వివరంగా పరిశీలించేందుకు గాను స్థాయీ సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రతిపక్షాలు సుముఖంగానే వున్నాయన్నారు. పార్లమెంటు సమావేశం కాలం తగ్గించకుండానే ఈ పని చేయాలన్నారు.

పార్లమెంటు పనిచేస్తున్న తీరుపట్ల తమకు సంతృప్తికరంగా లేదని ప్రధాని శ్రీమతి గాంధీ చేసిన ప్రకటన పట్ల శ్రీ వాజ్‌పేయి తీవ్ర అసమ్మతిని వెల్లడించారు. పార్లమెంటు దిగజారిపోతున్నదని. యిందుకు అధికార పక్షాన్ని నిందించ వలసి వుంటుందని ఆయన అన్నారు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విధిగా పార్లమెంటు సమావేశాలకు హాజరయ్యేవారని. సభావరికి రాద్దుడుతూ సభా గౌరవాన్ని నిలబెట్టేవారని, ప్రశ్నలకు సమాధానాలు యివ్వకుండా తిప్పించుకునేందుకు ప్రయత్నించే మంత్రులను మందలించేవారని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

శ్రీమతి గాంధీ ప్రధాని మాత్రమే గాక, సభానాయకులని, గమనిక అనే విధిగా పార్లమెంటు సమావేశాలకు హాజరుకావాలని శ్రీ

నల్గొండజి. మున్సిఫ్‌కోర్టులో

E. P' 6/81

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు నందరు
-డిక్రీ హోల్డర్

Vs

అబ్దుల్ సలీం-J. Dr

To

అబ్దుల్ తుర్: S/o అబ్దుల్ సలీం, 31 yrs, వ్యాపారము R/o గట్టుపల్ (గ) నల్గొండ జి.

సదరు శ. పి. మీ యొక్క హాజరు కోరకై 17-9-1982 నాటికి కోర్టుచే వాయిదా వేయబడినది. సదరు తేదీన మీరు స్వయముగా కాని మీ తరపున వకీలు గాని కోర్టులో హాజరు కాకుండా ఆక్షేపణలు తెలుపని యెడల కేసు మీ పరోక్షంలో నిర్ణయింపబడును

(కోర్టు వారి ఆనుమతిలో)

పి. రామానుజాచారి

వకీలు, నల్గొండ.

నల్గొండజి. మున్సిఫ్‌కోర్టులో

O. S. No. 609/81

Between

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, నల్గొండ-వాది.

Vs

దుబ్బ లచ్చయ్య మరియు ఇరువురు ... -ప్రతివాదులు

To

పటేపుల శమరయ్య S/o ఇన్నయ్య, 50 సం. వ్యవసాయము R/o హైదరీపాలగూడ, నల్గొండ.

సదరు కేసు మీ యొక్క హాజరు కోరకై తేది. 17-9-1982 నాటికి కోర్టుచే వాయిదా వేయబడినది. సదరు తేదీన మీరు స్వయముగా కాని మీ తరపున వకీలు గాని కోర్టులో హాజరు కాకుండ ఆక్షేపణలు తెలుపని యెడల, కేసు మీ పరోక్షంలో నిర్ణయింపబడును.

(కోర్టు వారి ఆనుమతిలో)

పి. రామానుజాచారి

వకీలు, నల్గొండ.

టెండరు ప్రకటన

విజయవాడ వద్ద టాక్స్ బిల్డింగ్‌ను పోర్టకాంటల్ ఎక్స్‌టెంషన్ పైన (3వ మరియు 4 వ అంతస్తులు) వర్టికల్ ఎక్స్‌టెంషన్ పనికి గడచిన 5 సంవత్సరములలో రు. మూడు లక్షలు లేక అంతకుమించిన విలువగల కనీసం రెండు భవన నిర్మాణ పనులను (అర్. సి. సి. ఫ్రేమ్‌డ్ స్ట్రక్చర్) సంతృప్తికరంగా పూర్తి చేసిన, అర్హతగల సి అండ్ టి సివిల్ విభాగము, సి. పి. డబ్లు. డి., పి. డబ్లు. డి., ఎం. యు. యస్. మరియు రైల్వేస్‌కు చెందిన కాంట్రాక్టర్లనుండి భారత ప్రెసిడెంటు తరపున పిలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సి అండ్ సి సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ — 520010 వారిచే కోరబడుచున్నది.

గుర్తింపబడిన కాంట్రాక్టర్లుగా ఆగల కుజులవలను మరియు లైసెన్స్ కాంట్రాక్టు క్లియరెన్సు సర్టిఫికెట్, సంబంధిత ఇన్‌చార్జి ఇంజనీర్ నుంచి అనుభవమును సూచించు సర్టిఫికేట్లు దాఖలు చేసినవారికి టెండర్లు ఖారీ చేయబడును.

అంచనా విలువ రూ. 3,04,587. ధరావత్తు రు. 7615. టెండరు పారం ఖరీదు : రు. 31—20. టెండర్లు జారీ చేయుటకు ఆఖరు తేదీ : 20.9.82. సా. 3.00 గం. టెండర్లను 20.9.82 సా. 3.00 గంటల వరకు స్వీకరించి అదేరోజు సా. 3.30 గం. కు తెరవబడును. పని పూర్తి కే సమయపరిమితి : 12 (పన్నెండు) కొనసమయాలు మాత్రం.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

C.M.P.No.2955 80 అర్థరాత్రి బడితపనరు
C.R.P.S.R.47514 71 భూసంస్కరణలు
L.R.A.T. హైదరాబాదు. హైదరాబాదు.

కోర్టువారి 1978 వ సంవత్సరము డిసెంబరు 15వ తేదీన L.R.A. No.869/78 మీద చేయబడిన అప్పీలు ప్రతివాదియగు బాల్ల వీరమ్మ.

ఈ అప్పీలుతో రిజిస్ట్రేషన్ లేక సదరు డిక్రీ (ఉత్తర్వు) మీద మరల అప్పీలుదారుచే దాఖలు చేయ బడిన కోర్టులో రిజిస్ట్రేషన్ బడిన పనిని అందులో వాదించుటకు మీరు ఉద్దేశించిన ఎడల ఈ నోటీసు మీకు చేసిన 30 రోజులలోగా ఈకోర్టులో మీరు హాజరగుటలు ప్రాతమూలకముగా తెలిపి సదరు విషయమును అప్పీలు వారికి గాని, పిటిషనర్‌కు గాని, అతని వకీలు గారికి గాని తెలియ పరచబడిన పనిని మీకు తెలియ చేయుచున్నది.

మీరున్నయంగా గాని, వకీలు మూలమున గాని, లేక ఈ అప్పీలులో ఎట్టి ప్రకారము, మీరు గాని వ్యవహరించుటకు అధికారమును పొందినట్టి మరి ఎవ్వరి మూలముగా గానిహాజరగుటకు ప్రాత మూలముగా తెలియచేయని ఎడల మీ పరోక్షమున అప్పీలు విమర్శించబడి తీర్మానించబడును.

అప్పీలు వాదిపైన జారీ చేయుటకు అడ్రసు (చిరునామా) అతని అడ్వకేటుగారు.

[సం.] - -

ప్రభుత్వ న్యాయవాది
హైకోర్టు, ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్.

నెల్లూరు ప్రాజెక్టు, విశాఖపట్నం

దాక్షిణ మధ్య రైల్వే, విశాఖపట్నం నందు స్టేషనులు శిథిలపరచుట మరియు బిల్డింగ్స్ 25వ మరి 25 సిలకారకు నష్టపరచి పని చేయుటకుగాను కొందరు కాంట్రాక్టర్లు టారి చేయుటకై తగిన అనుభవం గల అనుభవం కాంట్రాక్టర్ నుండి దరఖాస్తులు పి డబ్ల్యు ఇ (సి & ఎ), డైరెక్టర్ జనరల్, నేవీ ప్రాజెక్టు, విశాఖపట్నం—530014 వారిచే 18-9-1982 వరకు కొరబడుచున్నవి. అంచనా విలువ రూ 6 లక్షలు. ధరావత్తు సొమ్ము రూ 9,000. ఇతర వివరాలకు 11-8-82 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి. ట్రేడ్ జర్నల్‌లో తెలిపి వున్న వివరాలు జతపరచని దరఖాస్తులు పరిశీలింపబడవు.

davp 681(68)82

సాహిత్య మాస పత్రిక

భారతి

తప్పక చదవండి.

తంతి తపాలా శాఖ

పి టి కె బిల్డింగ్ (సంచార్ భవన్) సికింద్రాబాదు వద్ద నిలువుగా వున్న (కొత్త భవనంపై 3 వ అంతస్తును లోపలి సర్దినూలో నూతన నిర్మించుటకు గాను అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి & టి, సివిల్ డివిజన్ నెం. II, బర్కత్‌పురా, హైదరాబాదు —500027 వారిచే తి 18-9-82 నాడు సు. 3 గంటల వరకు అందుకొనబడి అదేరోజు మ. 3-30 గంటలకు తెరవబడును. అంచనా విలువ రూ. 3,17,830. ధరావత్తు సొమ్ము రూ. 7,946. టెండరు ఖరీదు రూ. 31—20. టెండర్ల జారీకి ఆఖరు తేదీ 16-9-1982. టెండరు డాక్యుమెంట్లను జారీ చేయుటకుగాను కాంట్రాక్టర్లు జారీలో వున్నట్లు తెలుపు నిదర్శన పత్రము, ప్రస్తుతపు ఆదాయపు పన్ను క్లియరెన్స్ సర్టిఫికేటు మరియు అనుభవం లాలూకు నిదర్శన పత్రము ఇంజనీర్ ఇన్‌చార్జ్‌చే సంతకం చేయబడ తాము నిర్వహించిన పనుల జాబితాను దాఖలు పరచవలెను.

davp 710(705)82

నల్గొండజి. మున్సిఫ్‌కోర్టులో

I. A. No. 271/82
IN
O. S. No. 1044/80

Between

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, నల్గొండ
—పిటిషనర్/వాది

Vs

వంగరి పెరటమ్మ మరియు ఇతరులు

To

1) వంగరి పెంటమ్మ w/o లేటు వంగరి చిన్నయ్య 50 సం. R/o రూమ్. నెం. 51 పార్వతి బిల్డింగ్స్ మెయిన్ రోడ్, దాదర్ బొంబాయి.

2) వంగరి పరమేశం S/o లేటు వంగరి చిన్నయ్య 16 సం., మైనరు తల్లి వంగరి పేరటమ్మ కస్టడీలో.

సదరు కేసు లేటు వంగరి చిన్నయ వారసులైన మీ యొక్క హాజరు కొరకై తేది. 14-10-1982 నాటికి వాయిదా వేయబడినది. సదరు తేదీ నాడు మీరు స్వయముగా కాని మీ తరపున వకీలు గాని కోర్టులో హాజరు కాకుండ ఆక్షేపణలు తెలుపనియెడల సదరు పిటిషన్ మీ పరోక్షంలో నిర్ణయించబడును.

(కోర్టువారి ఆనుమతిలో)

పి. రామానుజాచారి

వకీలు, నల్గొండ.

జిల్లా మున్సిఫ్‌కోర్టునల్గొండ.

O.S. No. 48/1982

Between

ఇండియన్ బ్యాంకు నల్గొండ బ్రాంచి-వాది

And

1. నిమ్మదీ ఇనాయతుల్లా
2. మొహమ్మద్ జబ్బీరు— నతివాదులు

దావా: రు 440-నష్టాల కొరకు.

సదరు దావాలో ప్రతివాదులైన మీరు సమనులు ముట్టుకుండా లక్ష్యించుచున్నారు. తే. 8-10-1982 రోజున మీరు కోర్టులో హాజరై మీ అభ్యంతరములు తెలుపు కొనగలరు లేనచో మీ పరోక్షములో దావా పరిక్షీ చేయబడును.

కోర్టు అనుమతితో

టి. వెంకటనారాయణ
B. com. LL. B.
వాది తరపు అడ్వకేటు.

నందికొట్కూరు తాలూకా నిడ్జూరు గ్రామంలో ఎండిపోయిన సేద్యపు నీటి బావి

కర్నూలు జిల్లాలో కరువు రక్కసి

(1-వ పేజ తరువాయి)

మూపాయలు అవసరమని ప్రభుత్వాన్ని కోరడం ఎంతో గమనించదగ్గ విషయం.

ఈ జిల్లాలోని అధికారులు, రాజకీయ నాయకులు ఐక్యంగా వుండి కరువు రక్కసిని పారద్రోలిన నాడే రైతులకు మేలు కలుగుతుందని శ్రీ ముసలిరెడ్డి దృఢ విశ్వాసం.

మొత్తం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరినట్లు కూడ తెలిపారు.

ద్రోణాచలం, పత్తికొండ, ఎమ్మిగనూరు తాలూకాలను కూడ వెంటనే కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని దోన నియోజకవర్గం శాసన సభ్యుడు. మాజీ జలసంపత్ అధ్యక్షులు శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

వర్షపాతం ప్రతికూలతపై కరువు ప్రాంతంగా నిర్ణయించడంలో న్యాయం లేదనీ. వర్షం ఒకేచోట పరిసరాల మాత్రాన మొత్తం తాలుకాకు మేలు జరుగదన్నారు. వర్షలేక బావులు, కుంటలు చెరువులు ఎండి పోయాయన్నారు.

పశువులకు మేత కూడ దొరకని పరిస్థితి వస్తుందనీ, కాబట్టి ప్రభుత్వం రైతులను, రైతుకూలీలను ఆదుకునేందుకు వెంటనే కరువు పనులు చేపట్టాలని శ్రీ కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

(కం)

కరువుపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 12 : రాష్ట్రంలో కరువు పరిస్థితి విలయతాండవం చేస్తూ వుంటే ప్రభుత్వంలోనివారు బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్య వైఖరితో, పదవీ వ్యామోహంతో, ధన అహంతో, కీరీ కుండూలితో సతమత మవుతూన్నారని లోక్‌దళ్ నాయకుడు, శాసన మండలి సభ్యుడు శ్రీ మంకర సత్యనారాయణ ఒక ప్రకటనలో విశదంగా వివరించారు.

ఇటువంటి వైఖరిని అవలంబిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం పాలించే హక్కు కోల్పోయిందని, వెంటనే మంత్రివర్గం రాజీనామా చేయాలని ఆయన కోరారు.

ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే తీవ్ర పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరిక చేశారు.

ప్రతిజిల్లాకు ఒక మంత్రిని పంపి, శాసన సభ్యులమండలి సభ్యులఅధికారుల సమావేశాలు ఏర్పాటుచేసి, పరిస్థితిని మదింపు చేసి సత్వర సహాయ చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి ఈ 9వ ఉభయ సభలలోను వాగ్దానంచేశారని, కానిఇప్పటి వార్తలప్రకారం మంత్రులందరూ హస్తినాపురంచేరి నాయకత్వం కోసం ముఠాలు ఏర్పడి సీగపట్లు పట్టు కొంటున్నారని విదితమవుతున్నదని ఆయన పేర్కొన్నారు.

రాయలసీమలోని నాలుగు జిల్లాలో కోట్లాది రూపాయల పెట్టుబడితో చేసిన చేరుసెనగ, జొన్న, నల్ల ముప్పుగు పునాస పైర్లన్నీ ఎండిపోయాయని, ఒక్క అనంతపురం జిల్లాలోనే విత్తనాలకు రు 36కోట్లు వ్యయం అయినట్లు అధికార్లు అంచనా వేశారని, ఒక్క పైసా కూడా తిరిగివచ్చే ఆశలు లేవని ఆయన వివరించారు.

కర్నూలు జిల్లాలో రైతాంగం నిరాశోపహతులయి ఉన్నారని, చిత్తూరు జిల్లాలో వంటలమాట అటుంచి త్రాగేందుకు నీరు మంచినీరులేదని, నిజాజిల్లా కరువు పరిస్థితి ఆ పరిశీలించిన తీర్మానమే స్పష్టం చేస్తున్నదనిఇక విజయనగరం జిల్లాలోని పార్వతీపురం పాలకొండ ప్రాంతాల్లో కూలేటి పనులేవీ లేవన్నారని శ్రీకాకుళంజిల్లా పరిస్థితి, పిఠాపురం, తాలూకాలో సాగునీటి చెరువులు ఎండిపోయాయని మహబూబ్‌నగర్, జిల్లా లో పరిస్థితులు ఆధ్వాన్నంగా తయారయినాయని, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మెట్ట ప్రాంతాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి నెలకొనిఉన్నదని, మొత్తం మీద రాష్ట్రంలో 13 జిల్లాల్లో 98 తాలూకాల్లో గత 25సంవత్సరాలలో దారుణ కరువు పరిస్థితి ఏర్పడిందని శ్రీ మంకరజయ ప్రకటనలో వివరించారు. 1943 బెంగాల్ క్షామం ఆంధ్రప్రదేశ్‌లో పునరావృత్తం కాగలదని ప్రజానీకం భయపడుతు లవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో కరువు పనులకు రు 4 కోట్లు ఇవ్వాలని జి. వ. చైర్మన్ విజ్ఞప్తి

నెల్లూరు, సెప్టెంబరు 13

ఈ జిల్లాలో దుర్భిక్ష సహాయ పనులకు రు 4 కోట్లు విడుదల చేయాలని నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పెంకటసుబ్బయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆనేక గ్రామాలలో మంచి నీటి కరువు ఏర్పడిందనీ వర్షాలు పడనందున పేసిన విత్తనాలు మొలకెత్త లేదనీ, పశువులు ఇంకా వెయలేదనీ ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు.

పనులు దొరకక వ్యవసాయకూలీలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని పశువులకు దాణాకొరత ఏర్పడిందన్నారు.

ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమానికి మరిన్ని నిధులు విడుదల చేయాలనీ ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

టీవీలో నేరోజు

నా 7.30 గంటలకు భాగ్యదర్శిని, సాహిత్య చర్చ పత్రికలు డా. వాయిశ్రీకృష్ణ కుమారి శ్రీమతి యాదిరెడ్డి సులోచన, ఇమారి తారారెడ్డి పాల్గొంటారు.

కడప జిల్లాకు అదనపు నిధులు

కడప సెప్టెంబరు 13

జిల్లాలో దుర్భిక్షపరిస్థితులు ప్రభుత్వం గమనిస్తోందనీ, వీటి కొరత తీరడానికి బడ్జెట్‌లో కేటాయించినవి. 133 పథకాలను ఎక్కువ మొత్తం ఈ జిల్లాకు ఇవ్వబడుతున్నదని రాష్ట్ర ప్రభుత్వ స్థితియు కార్యదర్శి శ్రీ బ్రహ్మణ కుమార్ జిల్లా పరిషత్ హాలులో అధికారుల సమావేశంలో ప్రకటించారు. దుర్భిక్ష పరిస్థితియని జిల్లాకు అదనపు నిధులు పనికూర్చగలమని హామీ ఇచ్చారు. కలెక్టరు వివరణయిన నివేదికను 15వ తేదీలోగా సమర్పిస్తారని చెప్పారు. కేంద్రం తగిన నిధులు ఇవ్వని పక్షంలో జాతీయ పరిస్థితిని ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వం నిధులను పని చేపడుతుంది.

డబల్‌డిపి, డిపిఎపి ఎన్ఆర్ఇపి క్రింద అందుబాటులో వున్న నిధులతో పనాకేలర నిధులు అడ్డు చేసి ప్రస్తుత పరిస్థితిని ఎక్కువగా వద్దనీ అన్నారు. అధికారులు కార్యరంగంలోకి గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని కోరారు. అడ్డుల మంజూరుల అవరోధాలు తొలగించడంలో సహాయ పడగలమని తెల్పారు. యుద్ధప్రాతిపదికపై సహాయ పర్యాలు అమలు జరుగుతాయన్నారు.

పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ పిం చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహిస్తూ జిల్లా స్థాయిలో రిగ్గులు ఏర్పాటు చేయాలని సూచించారు. శాసనసభ్యుడు శ్రీ వి. శివరామకృష్ణరావు ప్రసంగించారు. కోడూరు సమితి అధ్యక్షులు శ్రీ వారాయణయ్య ప్రసంగిస్తూ, అవసరమయిన చోట్ల గొట్టపుబావుల మంజూరుకు కలెక్టరుకు అధికారమివ్వాలని కోరారు. శ్రీ జి. రామనుబ్బారెడ్డి గత రెండు సంవత్సరాలుగా పశుగ్రాసం లభించడంలేదని, వ్యవసాయ కూలీలు, పాడిగల రైతులు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని చెప్పారు. రాజ్యసభ సభ్యులు శ్రీ ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు సమితి అధ్యక్షులు శ్రీ హ్మ షికేశరెడ్డి ఇలాంటి సమావేశాల వలన ప్రయోజనంలేదని, ఏటా కరువు ఎదురవుతూనే వుందని, శాశ్వత పరిష్కారం కనుగొనాలని కోరారు.

శ్రీ బ్రహ్మణకుమార్ జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొనడానికి శాశ్వత మార్గాలు యోచిస్తామని, విధేయగా పరిష్కరించేమార్గంచూస్తామని చెప్పారు. కలెక్టరు శ్రీ జి. రాయుడు జిల్లా పరిస్థితులు కార్యదర్శికి వివరించారు. శ్రీ పి. శివరామ వీటిని పరిశీలించడ్వారా తోడ్పడ శాసాడాలన్నారు.

కదిరి పురపాలకసంఘం

అర్. సి. నెం. 3474/82.ఇ 1
తేది. 7-9-1982.

ప్రకటన

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము కాంట్రాక్టర్ల రిజిస్ట్రేషన్ రూలు ప్రకారం కదిరి పురపాలక సంఘములో సివిలు మరియు ఇతర పనులు చేయుటకు గాను రిజిస్టరు కాంట్రాక్టరుగా పేరు నమోదు చేసికొనుటకుగాను దరఖాస్తులు 28-9-82 తేది లోగా నిర్ణీత పారములో మునిసిపల్ కమిషనరు గారికే స్వీకరింపబడును.

దరఖాస్తు పారములు మరియు ఇతర వివరములకు మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

(సం) జి. బూశన్న

మునిసిపల్ కమిషనరు.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దేవస్థానము

శ్రీశైలం, [కర్నూలు జిల్లా]

టెండరు నోటీసు

R. C. No. E. 3/2809 82 dt. 5—9—1982

ఈ క్రింద కనబరచిన పనులు చేయుటకు మరియు సామాన్లు వన్నలు చేయుటకు ఈ క్రింద పంతకము చేసినవారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు విలువ	ధరావత్తు మొత్తం	సెక్యూరిటీ డిపాజిట్	పనిని పూర్తి చేయుటకు సమయపరిమితి
1.	పాతకేశ్వరము క్రొత్త ప్వారము పోవుమార్గము లకు శిల్పశోభితస్తంభములు నిర్మాణం చేయుట.	రూ. 15,000	రూ. 375-00	15	2నెలలు
2.	దేవస్థానము క్యాంటీను భవనమునకు విద్యుదీకరణ చేయుట.	13,500	337-50	15	1 నెల
3.	శ్రీభ్రమరాంబా దేవి, ఆలయము ముందు నిర్మించిన మూడంతస్తుల గోపురంపై సిమెంటు బొమ్మలు చేయుట.	14,820	370-50	15	2నెలలు
4.	దేవస్థానం కాటేజీల కిటికీలకు, తలుపులకు రంగు చేయుటకు.	26,000	650-00	20	2నెలలు
5.	నీటిసరఫరా సామానులు సప్లయి చేయుట.	1,66,500	2,500-00	15	15రోజులు
6.	సంపు స్పేరు సామాను సప్లయి చేయుట.	89,200	1,784-00	15	15రోజులు
7.	ఎలక్ట్రికల్ సామాన్లు సప్లయి చేయుట.	1,14,400	1,850-00	15	15రోజులు
8.	శానిటరీ సామానులు సప్లయి చేయుట.	27,700	692-00	15	15రోజులు
9.	హార్డువేరు సామాన్లు సప్లయి చేయుట.	10,000	250-00	15	15రోజులు
10.	వడ్రంగి సామాన్లు సప్లయి చేయుట.	12,900	322-00	15	15రోజులు

టెండరు షెడ్యూల్స్ కావలసినవారు తమ దరఖాస్తులను 21—9—82వ తేదీలోపుగా షెడ్యూలు ఖరీదు నేరుగా దేవస్థానం ఖజానాలో చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు 23—9—82 నుండి 25—9—82 తేదీవరకు తారీ చేయబడును. ఇంకా వివరములు కావలసినవారు శ్రీశైల దేవస్థానము, కార్య నిర్వహణాధికారి వారి కార్యాలయమునుండి (సెలవు దినము మినహాయించి) పొంద వచ్చును. టెండర్లు నిర్ణీత పారములలోనే వుండవలెను. పూర్తిచేసిన టెండర్లు 30—9—82 తేది సాయంత్రము 4—30 గంటల వరకూ స్వీకరించబడును. మరియు అదేరోజు సాయంత్రం 4—45 గంటలకు హాజరైన టెండరు దార్ల సమక్షమున కార్య నిర్వహణాధికారిగారిచే గాని లేక వారి అనుమతి పొందిన అధికారిచేగాని టెండర్లు తెరువబడును. ప్రతి పనికి విడురుగా చూపబడిన ధరావత్తు మొత్తమునకు బ్యాంకు డ్రాఫ్టుగాని, పేఆర్డరుగానీ, కార్య నిర్వహణాధికారి శ్రీశైల దేవస్థానంవారి పేర తీసుకుని టెండరుతో జతపర్చవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఏటెండరు నైనా, పూర్తిగా గానీ లేక పాక్షికముగా త్రోసివేయు అధికారము కార్యనిర్వహణాధికారికి గలదు.

యస్. చిట్టిబాబు,
కార్య నిర్వహణాధికారి.

INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH

SENIOR RESEARCH FELLOWSHIPS UNDER HUMAN RESOURCES DEVELOPMENT PROGRAMME—82-83

Applications are invited for the awards of I.C.A.R. Senior Fellowship for Post-graduate Study and research at Doctorate level leading to award of degree in the field of Agriculture, Animal Sciences, Agricultural Engineering and Home Science during 1983 under Human Resources Development Programme of the Council with a view to develop trained professional manpower in tribal, hill drought or flood-prone and comparatively backward areas of the Country.

The fellowships could be availed only at an Agricultural University/ICAR Institutes or any other Institution of Agriculture recognised by I.C.A.R. where the Post-Graduate degree is awarded on the basis of course work and research both. Under the Scheme it is proposed to allot *one* Senior Fellowship to each of the districts listed below to promote agricultural menpower development in these areas. The districts in each state to which the fellowship will be awarded are indicated below :

Andhra Pradesh : Anantpur, Chittor, Cuddapah, Kurnool, Mahbubnagar, part of Srikakulam Distt. (Tribal area), East Godavery, West Godavery, Visakhapatnam, Khammam and Warangal Distt.

Assam : Mikir Hills, North Cachar Hills, Goalpara, Nawgong, Sibsager, Dibrugarh, Kamrup, Lakhimpur, Darrang and Cachar (flood effected areas).

Arunachal Pradesh : Siang, Subansiri, Kameng, Lohit, Tirap.

Bihar : Monghyr, Palamau, Nawadah, Rohtas, Ranchi, Singhbhumi, Saharsa, Patna, Sitamarhi, Motihari, East Champaran, West Champaran, Darbhanga, Muzaffarpur, Madhuban' and Khagalia Distts. (Flood Prone area), Santhal Pargana Distt. (Tribal area).

Gujarat : Kutch, Banaskantha, Sundranagar, Rajkot, Jainnagar, Amreli, Panchinchal (also hill area), Dangs, Suberkantha (Tribal Area).

Haryana : Mohindergarh

Himachal Pradesh : Bilaspur, Chamba, Kangra, Kulu, Kinnaur, Lahaul & Spiti, Mahasu, Mandi, Simla, Sirmur, Una, Solan and Hamirpur.

Jammu & Keshmir : Doda (also hill area), Srinagar, Anantnag, Beramulla, Ladakh, Udhampur, Jammu, Kathua, Rajauri, Poonch.

Karnataka : Bijapur, Belgaum, Dharwar, Chitaldurg, Kolar, Coorg, North Kanara, South Kanara.

Kerala : Palghat, Malappuram, Idukki Distt. and Wynad areas of Kozhikode Distt. (Hilly areas).

Orissa : Phulbani (also hill area), Kalaghandi (also hill area), Bolangir, Dhenkanal, Ganjam, Keonjhar, Koraput, Mayurbhanj, Sambalpur, Suniargarh, Puri, Cuttack, Balasore.

Rajasthan : Jaisalmer, Barmer, Jalore, Durgapur, Banswara, Pali, Jodhpur, Nagour, Churu, Ajmer, Sirohi, Udaipur.

Tamil Nadu : Ramnathapuram, Dharampuri, Nilgiris.

Madhya Pradesh : Jhabua, Dhar, Betul, Sidhi, Mandla, Sarguja, Bastar.

Maharashtra : Nasik, Ahmednagar, Pune, Satara, Sangli, Sholapur, Ratnagiri, Melghat (Amravathi Distt.). Sironcha (Chandrapur Distt.), Hill and Tribal Areas of Vidarbha region.

Manipur : Manipur North, Manipur West, Manipur South, Manipur Central, Manipur East.

Meghalaya : United K & J Hills, Garo hills.

Uttar Pradesh : Mirzapur, Allahabad Banda, Jalaun, Hamirpur, Dehradun, Nainital, Uttar Kashi, Chamoli, Pithoragarh, Almora, Pauri Garhwal, Tehri Garhwal, Azamgarh, Gorakhpur, Basti, Ghazipur, Ballia, Deoria, Lekhimpur (Kheri).

Nagaland : Kohima, Mokokochung, Tuensang.

West Bengal : Purulia, Bankura, Midnapur, Darjeeling, Hooghi, Murshidabad, Burdwan, Jalpaiguri, Siliguri, Nadia.

Tripura : West Tripura, South Tripura & North Tripura.

Value of Fellowship : The value of fellowship will be Rs. 600 p.m. for a period of two years and Rs. 700 p.m. for the third year. It also carries a contingent grant of Rs. 3,000 per annum for the purchase of essential chemicals, equipments, books and for undertaking tours connected with Post-Graduate work.

Eligibility : (a) The candidate must be a domicile for not less than 10 (Ten) years in one of the districts listed and must have passed one of the qualifying examinations from an Institution in the district (High School/Pre-University/Ist degree M.Sc., M.V.Sc. or equivalent). However, preference will be given to candidates in service and to the first generation learners. The candidates applying for this fellowship should produce a certificate from the competent authority to this effect. In the absence of such a certificate the application will not be considered. (b) A candidate who has passed the Master's degree exam. with a minimum of 45% marks (40% in the case of Scheduled Tribe/Scheduled Caste candidates) or equivalent grade point average will be eligible for the fellowship in the respective subjects. (c) A candidate who has appeared in the final year examination of the Master's degree programme is also eligible to apply. However, he has to produce satisfactory evidence for passing the Master's degree (Marks sheet) latest by 15-10-82 otherwise his application will not be considered. (d) A student who has completed one year of study in the Ph.D. Programme on the last date for the receipt of applications (viz.15-10-82) will not be eligible to apply.

Age Limit : Below 45 years on the 1st of August of the year in which the candidate is seeking the fellowship, (viz. 1-8-82).

Duration : The normal duration of fellowship will be 3 calendar years. This will be extendable by a maximum of 6 months period in exceptional cases.

Mode of Selection : The selection for the Senior Fellowships will be made on the basis of the academic performance of the candidate starting from Matric to the Master's degree and also his/her performance in an interview held by I.C.A.R. for the purpose.

HOW TO APPLY : Application forms and the list of the subjects for which the fellowships are available can be obtained from the Section Officer (HRD Cell, Room No. 410-A, I.C.A.R., Krishi Bhavan, New Delhi-110 001). A self addressed envelope of the size of 23 x 10 cm bearing 0.50 paise stamp should be sent alongwith the request for application form. Requests for the supply of application forms will be entertained upto 30.9.1982. Applications completed in all respects duly supported by attested copies of the mark lists on the prescribed proforma together with crossed Indian Postal Order of the value of Rs. 5 and (Rs. 2, in case of SC/ST candidates) in the name of the Secretary, Indian Council of Agricultural Research, Krishi Bhavan, New Delhi-110 001 payable at the G.P.O. New Delhi as application fee should reach the Section Officer, HRD Cell, Indian Council of Agricultural Research, Room No. 410-A, Krishi Bhavan, New Delhi-110 001, latest by 15-10-1982.

davp 82/859

మార్కాపురం మునిసిపాలిటి

బహిరంగ వేలము నోటీసు

రే. బి. నెం. 4850/81— బి2 తేది 8—9—82

ఈక్రింది వివరించిన మునిసిపల్ ఆస్తులను గుత్తకు యిచ్చుటకు,మార్కాపురం మునిసిపల్ కమీషనరుగారిచేగాని లేక వారిచే అధికారమును పొందిన వారిచేగాని, ది: 30—9—82వ తేది గురువారము ఉదయము 11గంటలకు మార్కాపురం మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలముపాట చేయబడును. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన, పాటకు ముందుగా సదరు ఆస్తికి ఎదురుగా చూపబడిన ధరావత్తు సొమ్మును మరియు రూ. 10,000లు అక్షరముల పదివేల రూపాయలకు తగ్గకుండా, సాల్వెన్సీ సర్టిఫికేటుతో సహా కమీషనరు గారికి అందజేసివేలం పాటలో పాల్గొనవచ్చును. ధరావత్తు సొమ్మును మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్ లేనివారిని పాటలో పాల్గొనివ్వరు. మిగతా విషయములను పనిచేయు వేళలలో మునిసిపల్ మేనేజరు గారిని సంప్రదించి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	గుత్త వివరములు	చెల్లించ వలసిన ధరావత్తు సొమ్ములు	గుత్త కాలపరిమితి
1.	కూరగాయల మార్కెట్టు కుదక్షిణము వైపున వున్న రూము నెం : 6/442—సి	రూ. 300	స్వాధీనము చేసినతేదీ తేదీనుండి31.3.87 వరకు.
2.	పాత నూర్కెటులోని నీళ్ళట్యాంకుకు దక్షిణమువైపున వున్న ఖాళీస్థలము.	300	స్వాధీనము చేసిన తేదీ తేదీనుండి31.3.85 వరకు.

[సం.] పి. రామమోహనరావు,
కమీషనరు.

ఒంగోలు పురపాలిక

టెండరు నోటీసు నెం. 22/82-83 డి యం.

ఈ దిగువ సదుపరించబడిన పనిని చేయుటకుగాను సీలువేసిన టెండర్లు నమోదుకాబడిన మునిసిపల్ కాంట్రాక్టర్ల నుండి కమీషనరుగారిచే గాని లేక వారి వద్ద అధికారము పొందిన వారిచే గానిది. 15—10—82 తేదీ సాయంత్రం 4—00 గంటల వరకు స్వీకరింపబడి సదరు టెండర్లు హాజరుగా ఉన్న టెండరుదార్ల సమక్షమున అదే రోజు సాయంత్రం గం. 4—30 లకు తెరువబడును.

టెండరు షెడ్యూలు ఫారములు 1కి రు. 100 లు చొప్పున మునిసిపల్ ఖజానాలో ది. 8—10—82 తేదీ లోగా చెల్లించి సదరు ఫారములు మునిసిపల్ ఇంజనీరువారి ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు ధరావత్తు స

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. భాద్రపద బ. ద్వాదశి : మంగళవారం

1982 ఎ సం. సెప్టెంబరు 14, మంగళవారం, బ. ద్వాదశి : రా. 12.22, పున్నమి : ప. 3.26, వర్జ్యం: రా. 3.19 మొదలు 4.48 వరకు.

1982 సం. సెప్టెంబరు 15, బుధవారం, బ. త్రయోదశి : రా. 9.55, ఆశ్లేష: ప. 1.44 వర్జ్యం : రా. 12.56 మొదలు 2.26 వరకు.

ఒదులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొదులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. భాద్రపద బ. ద్వాదశి మంగళవారం

శ్రీ అరాఫత్ ధోరణి

పాలస్తీనా విముక్తి సంస్థ అధ్యక్షుడు శ్రీ అరాఫత్ మొరాకో రాజధాని ఫెజ్‌లో జరిగిన ఒక అరబ్బు శిఖారాగ్ర సమావేశంలో ఒక విజ్ఞప్తి చేశారు. అరబ్బు నాయకులు అందరూ కలసి అమెరికా సంయుక్త రాష్ట్రాలు. ఇస్రాయెల్‌లవలన సంభవించగల ప్రమాదాన్ని ఎదుర్కొనటానికి ఉపాయాలని తయారు చేసుకోవాలని ఆయన అన్నారు.

అరబ్బుదేశాల ఉపాయం సైనిక ఆర్థిక రాజకీయ రంగాన్ని పినియోగించుకోవాలని శ్రీ అరాఫత్ అన్నారు. లెబనాన్‌లో సామ్రాజ్యవాదం, జియోనిజం (యూదుల తీవ్రవాదం) చేస్తున్న కుట్రలని నాశనం చేయాలని ఆయన తమ ప్రసంగంలో అన్నారు. ఇటీవలి కాలంలో లెబనాన్‌లో జరగినదంతా ప్రపంచం అంతటా సంచలనం కలిగించింది. అరబ్బుదేశాల నాయకులు చాలామంది చేతలలో కన్నా మాటలలోనే గట్టివారన్న యదార్థం మరొకసారి ఋజువయింది. అయితే పదికోట్ల జనాభా కల అరబ్ దేశాలని ఎదిరిస్తున్న ముప్పై లక్షల జనాభాకల ఇస్రాయెల్ పట్ల సానుభూతితో వ్యవహరిస్తున్న వారు ఎందరో శ్రీ బెగిన్ విధానాలని చూసి వ్యథ చెందడం మొదలు పెట్టారు. శ్రీ అరాఫత్ ఆయన అనుచరులు గెరిల్లాలుగా పేరుపొందారు. గెరిల్లాలు దౌర్జన్యాలు చేసి తమ లక్ష్యాలని సాధిద్దామనుకుంటారు. యుద్ధం చేసే వారెవరయినా యింతే. కాని శ్రీ అరాఫత్ ఇతర పాలస్తీనా విముక్తి సంస్థ వీరులు ఇస్రాయెల్ దాడికి తట్టుకోలేక లెబనాన్‌ని వదలి పారిపోవలసి వచ్చింది. ఇది సాహసంతోకూడిన పని అని ఎవరూ అనలేరు. అనలు ఈ పారిపోక కూడా అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రతినిధి శ్రీ హబీబ్ ద్వారానే వీలయింది. ఈయన సంరక్షణ లేక పోయినట్లయితే శ్రీ అరాఫత్ ఆయన అనుచరులకి ఏమిగతి పట్టేదో చెప్పడంకష్టం. భారతస్వాతంత్ర్యోద్యమాన్ని నడిపినవారు అహింసా మార్గాన్నే అవలంబించారు. శ్రీ అరాఫత్ అహింసావాది కానేకాడు. చివరికి ఆయన తమ శత్రువు ధాటిని తట్టుకోలేక పలాయనం చిత్తగించారు. మరొక దేశంలో తాత్కాలికంగా స్థిరపడి ఇప్పుడు హెచ్చరికలు చేస్తున్నారు. పాలస్తీనా విముక్తి సంస్థవారి ప్రచారానికి కొంత భయపడి అరబ్బుదేశాల పాలకులు అదేరకం ప్రచారం చేయవచ్చు కాని మొన్న జరిగిన లెబనాన్ యుద్ధంలో పా.వి.సం.కి ఇతర అరబ్బుదేశాల మద్దతు ఎంతఉందో స్పష్టంగా తెలిసిపోయింది. అసలు లెబనాన్‌లోనే శ్రీ అరాఫత్ ఎప్పుడు తమదేశాన్ని వదిలి వెళ్ళిపోతారా అనుకునే వారి శాతమే ఎక్కువగా ఉండిఉండాలి. అరబ్బుదేశాలవారి బాపట ఇంత మాత్రం ఉండగా వామపక్షపు రాజ్యాలుగా పిలువబడేవాటి మద్దతు శ్రీ అరాఫత్‌కి ఏమాత్రం ఉందన్న ప్రశ్నకి కూడా స్పష్టమైన సమాధానమే వస్తుంది. సౌదీ అరేబియారాజువంటి వారితో పోల్చిచూస్తే శ్రీ అరాఫత్ వామపక్షానికి చెందినవారుగా కనిపించవచ్చునేమోకాని నిజానికి ఆయన తక్కిన పశ్చిమ ఆసియా (అరబ్బు) రాజకీయవాదుల వలెనే నియంతృత్వపు లక్షణాలు కలవారే. ఇస్రాయేలని రద్దుచేస్తానన్న వారు ఆదేశంవద్ద మళ్ళీ మళ్ళీ అపజయంపొందారు. ఇక ప్రగల్భాలు మాని ఇస్రాయెల్‌తో సంధిచేసుకొనటం ఒక్కటే వారికి మిగిలినదీ అప్పట్లోనని అదుపులోకి తెచ్చుకున్న రష్యావారు లెబనాన్ విషయంలో కలుగచేసుకొనకుండా ఉండిపోవడానికి ఏదోకారణాలు ఉండి ఉండాలి. ఆగ్నేయఆసియాలో, ఆఫ్రికాలో, లాటిన్ అమెరికాలో కమ్యూనిస్టురాజ్యాలవారు పాశ్చాత్యదేశాల వారితో తలపడ్డారు, పడుతున్నారు. పశ్చిమాసియాలోని కొన్ని దేశాలలో వామపక్ష వాదులుగా చలామణి అయేవారు అధికారంలోనూ ఉన్నారు. కాని ఇస్రాయెల్ విషయంలో వారు మాటలలోతప్ప చేతలలో కలుగచేసుకొనడంలేదు. శ్రీ అరాఫత్ విజ్ఞప్తులు హెచ్చరికలు వార్తలలో ప్రముఖంగా కనపడవచ్చు. అంతకన్నా అవి సాధించగలిగినది ఏదీలేదనే అనుకోవాలి. ఇది విషాదకరమైన పరిస్థితి. ఎందుచేతనంటే పాలస్తీనానుంచి పారిపోయివచ్చినవారికి వారిదేశంలో పునరావాసం ఏర్పాటుజరగాలి. పాలస్తీనా ప్రాంతం మీదనుంచి ఇస్రాయెల్ పాలన తొలగిపోవాలి.

గ్రంథవిక్రయరంగంలక్ష్యసాధన ఎట్లా?

విజ్ఞానానికి ప్రాతిపదిక గ్రంథాలు. గ్రంథాల ప్రాథమిక లక్ష్యం పాఠకుల వద్దకి చేరడం. ఈదృష్టితో ఈ లక్ష్య సాధనకి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ దేశంలో జరిగిన కృషి ఏమిటలని మనం ప్రశ్నించుకుంటే సమాధానం మనకి అసంతృప్తినే కలుగ చేస్తుంది. గ్రంథాల అంతిమ లక్ష్యం పాఠకులకి చేరడమే. అంటే గ్రంథ ప్రచురణవల్ల సగం లక్ష్యమే సాధించ బడుతుంది. ప్రచురించిన గ్రంథం పాఠకుడికి అందించినవాడే మిగిలిన సగం లక్ష్యం పూర్తి అవుతుంది. అప్పుడే లక్ష్యసాధన కూడా అవుతుంది.

ప్రజల్నికాని ప్రభుత్వాన్ని కాని గ్రంథ ప్రచురణ ఆకర్షించినంతగా గ్రంథ విక్రయరంగం ఆకర్షించక పోవడం దురదృష్టకరమయిన విషయం. ప్రభుత్వం స్థాపించిన అకాడమీలు, తిరుమతి దేవస్థానం వంటి కొన్ని సంస్థలు గ్రంథ ప్రచురణకి విరివిగా ధన సహాయం చేయడం జరుగుతుంది. ఈ ధనసహాయంతో వివిధ గ్రంథ కర్తలు తమ గ్రంథాలని అచ్చువేయడం కూడా జరుగుతోంది. తదితరంగా ప్రచురణ అయిన గ్రంథాలు ఎన్ని ప్రతులు ముద్రిస్తున్నారు? ముద్రించిన సంవత్సరంలోగా ఎన్ని ప్రతులు అమ్మకం అవుతున్నాయో ప్రజలకి తెలుసా? ఈనివరాలు ప్రజలకి తెలియవు. ఈవివరాలు ప్రచురణ చేసిన గ్రంథకర్తకి మాత్రమే తెలుసు. ప్రచురించిన గ్రంథాలు సంవత్సరం నాటికి రెండు మూడువందలు విక్రయం అయి మిగతా ప్రతులు కట్టలుగా ఇంట్లో భద్రంగా వుంటాయి. ఒక సంవత్సరంలో 100 పైబడ్డవి ప్రచురిస్తే అందులో 70 లేక 80 పైబడ్డవి వరకూ ఇదే పరిస్థితిని ఎదుర్కొంటాయి. మిగతా గ్రంథాలు సుప్రసిద్ధ రచయితల నవలలు అవడంవలన కొద్దిగా అమ్మకాలు అవుతాయి.

కారణం ఏమిటని ప్రశ్నిస్తే అనేక కారణాలు వున్నా మనలికవైన ప్రధానమయిన కారణం ఒకటివుంది. ప్రచురణ అయిన గ్రంథం పాఠకుడి దృష్టికి రాకపోవడం. కొనడం అనేది తరువాతి విషయం. మందుగా ప్రచురణ అయిన ప్రతి గ్రంథం పాఠకుడి కంటపడాలి. "ఎవెస్కో" వంటి గ్రంథ విక్రేతలు రాష్ట్రంలో కొందరువున్నా, రాష్ట్ర జనాభాని పట్టి చూచినా, వివిధ ప్రాంతాలలోనూ ప్రచారణ అవుతున్న గ్రంథాల సంఖ్యని పట్టి చూచినా వీరుచేసే విక్రయాలు సముద్రంలో నీటి బిందువు పరిమాణంలో ఉంటుంది.

విక్రయరంగంలో పెరిగిపోయిన అవినీతి

ఎంతో కష్టపడి ధనాన్ని సేకరించుకొని గ్రంథాన్ని అచ్చువేసిన గ్రంథకర్తకి ఆ గ్రంథం దేశం నలుమూలలా అమ్మకం సాగించడం అనేది ఒక పెద్ద సమస్య. అమ్మకాలు సాగించడానికి రెండు ప్రధాన మార్గాలు వున్నాయి. మొదటిది రాష్ట్రంలో అక్కడా అక్కడా ఉన్న గ్రంథ విక్రేతలు. రెండవది వివిధ గ్రంథాలయాలు. గ్రంథ విక్రయానికి ప్రధాన మార్గాలయిన ఈ రెండు రంగాలూ పీకల దాకా ఉన్న అవినీతిలో మునిగివున్నాయి.

గ్రంథ విక్రయదారులు మందుగా మన గ్రంథం అమ్మడానికే అంగీకరించరు. "ఇలాటి పుస్తకాలు ఎవరూ కొనడంలేదు!" అంటూ కథ ప్రారంభం అవుతుంది. "బాబ్బాబు ఎలాగయినా మా గ్రంథం అమ్మి పెట్టండి!" అంటూ గ్రంథకర్త ప్రారంభిస్తాడు. విక్రయదారు "సరే" అంటూ 35 40,50 శాతం డిస్కౌంటు అడుగుతాడు. అంత డిస్కౌంటూ అంగీకరించి గ్రంథాలు ఇచ్చినా, అమ్మకాలు అయిన సొమ్ము మనూలా చేసుకో దానికి గ్రంథకర్త మనూడు చెరువులనీరు తాగాలి! ఒకపోతే జిల్లా గ్రంథాలయాలు వున్నాయి. వీరు 30, 40.50 శాతాలు కొనే అవకాశం ఉంది. దీనికి గ్రంథాలయ శాఖ అంగీకారంకాని విద్యాశాఖ అంగీకారం కాని ఉండాలి. ఈ అనుమతులు అన్నీ సంపాదించి జిల్లా గ్రంథాలయంచే తన గ్రంథం పాఠకులు కొనిపించడానికి కొన్ని జతల చెప్పులు అరుగుతాయి. తరువాత గ్రంథాలయంలో అధికారికి "అమ్మాయ్యాయి" పట్టి చెప్పవలసి ఉంటుంది.

గ్రంథకర్తకి పాటకుడితో సరాసరి సంబంధం ఏర్పడే మార్గం అన్వేషించాలి. అవినీతిలో మునిగివున్న పైపేటు పుస్తక విక్రయసంస్థలు జిల్లా గ్రంథాలయాలపై ఆధారపడకుండా గ్రంథకర్తలు సరాసరి పాటకులకి తమగ్రంథాలు అందచేయగలిగే ఒక వ్యవస్థని రూపొందించాలి. ఈ వ్యవస్థకి ఆర్థిక సహాయం ఎంతో అవసరం. కనుక ఇందుకు ప్రభుత్వమే పూనుకోవాలి. పంచవర్ష ప్రణాళికల పరిధిలోకి అనేక రంగాల చేరినా గ్రంథ విక్రయ రంగం ఇప్పటివరకూ పంచవర్ష ప్రణాళికల పరిధిలోకి రాలేదు. ఇప్పటికయినా ఈ ప్రధాన రంగాన్ని గుర్తించి ప్రభుత్వం తన ప్రణాళికా కేటాయింపులలో "పుస్తక విక్రయ రంగంలో"లో కొన్ని అభివృద్ధి పథకాలు చేపట్టడానికి కొంత మొత్తాన్ని కేటాయించడం ఎంతయినా అవసరం.

గ్రంథ విక్రయ రంగ అభివృద్ధికి ఒక పథకం 1. చాలాకాలంగా దొరలు స్థాపించిన "స్టాలర్ అండ్ కో" "హిగిన్ బోథమ్స్" వంటి పుస్తక విక్రయ "స్టాల్సు" ఆంధ్రదేశం అంతటా స్థాపించాలి. వీటికి "విజ్ఞాన విక్రయశాల" అనే నామకరణం చేయాలి. (2) రాష్ట్రంలో 25 వేల జనాభా, 50 వేల జనాభా లక్ష్యంపైగా జనాభా కలిగిన పట్టణాలని ఎన్నుచేసి సుమారు 200 పట్టణాలలో ఈ "విజ్ఞాన విక్రయశాల"లు తెరవాలి (3) స్టాలు నిర్మాణానికి ఒక మోడల్ (డిజైన్) రూపొందించి అదే రూపంలో 200 పట్టణాలలోనూ స్టాల్ తెరవాలి (4) స్టాలు నిర్మాణానికి 25వేల జనాభా కలిగిన పట్టణానికి రూ 15 వేలు, 50 వేల జనాభా కలిగిన పట్టణానికి రూ 20 వేలు, లక్ష జనాభా కలిగిన పట్టణానికి రూ 25 వేలు అప్పు ఇవ్వాలి. (5) ప్రతిస్టాల్‌లోనూ గ్రంథాభిలాష కలిగిన వ్యక్తుల్ని "సేల్స్‌మెన్"గా నియమించి కొంత జీతం, అమ్మకాలపై కొంత కమిషన్ సేల్స్‌మెన్‌కి ఈయాలి. (6) ఈ 200 స్టాల్సుపై కేంద్ర కార్యాలయం ఒకటి ఏర్పాటు చేయాలి. (7) కేంద్ర కార్యాలయం గ్రంథకర్త ప్రచురించిన ప్రతి గ్రంథం మొదట 1000 ప్రతులు స్వీకరించి, లాటి ధరలో, "సాలుగవ వంతు" వెంటనే గ్రంథకర్తకి చెల్లిస్తుంది. (8) గ్రంథకర్తకి ప్రతీవారా అప్పటికి అయిన అమ్మకాల మొత్తం చెల్లిస్తూ ఉంటాయి. (9) అవిధంగా 6 నెలలు అమ్మకాల మొత్తం పంపి, తరువాత అమ్మగాడు కాని ప్రతులు గ్రంథకర్తకి వాపసు పంపబడతాయి. (10) గ్రంథం ధరపై 25— శాతం కమిషన్ మినహాయించుకొని, మిగిలిన డబ్బుకి లెక్క చూపి, గ్రంథకర్త ఎకౌంటు పరిష్కారం చేయబడుతుంది (11) గ్రంథకర్త కోరితే ఇదే విజ్ఞాపనపై మరొక ఆరు నెలలు వారి గ్రంథాలు విక్రయించడం జరుగుతుంది. సంవత్సరం అయాక పుస్తకాలు పూర్తిగా వాపసు చేసి, ఎకౌంటు పరిష్కారం చేయడం జరుగుతుంది. (12) గ్రంథ విక్రయంపై వచ్చే 25— శాతం కమిషన్‌లో 5—శాతం సేల్స్‌మెన్‌కి మిగితా 20—శాతం కేంద్ర కార్యాలయానికి చెందుతుంది, (13) కేంద్ర కార్యాలయానికి అందే 20—శాతం కమిషన్ మొత్తంలో సేల్స్‌మెన్ జీతాలు, కేంద్ర కార్యాలయం నిర్వహణ జరుపుతారు. (14) కేంద్ర కార్యాలయం, గ్రంథకర్త పంచి 1000 ప్రతులు స్వీకరించిన వెంటనే 200 కేంద్రాలకీ తరగతుల వారీగా 3, 5, 10 ప్రతులు చొప్పున పంపుతారు. అనగా లక్ష కిపైగా జనాభా కలిగిన పట్టణంలో స్టాలు ఆరు వెలల కాలంలో 10 ప్రతులు అమ్మకం చేయాలన్న మాట. ఇది అతి కనిష్ట అంచనా, స్టాలుగా ఇదీ పథకం.

ఇప్పటివరకూ గ్రంథ ప్రచురణకే ప్రభుత్వం ఇతర సంస్థలు గ్రంథకర్తకి సహాయపడుతున్నారు. విక్రయ రంగానికి కూడా పై పథకం స్వీకరించి ప్రభుత్వం దాని అమలుకి ఆర్థిక సహాయం చేయాలి.

ఆంధ్ర దేశంలో (ఇదానికి భారత దేశంలోనే) గ్రంథ ప్రచురణ, గ్రంథ విక్రయ రంగాలు అతి దీనావస్థలో వున్నాయి. 5 కోట్లు జనాభా కలిగిన తెలుగు రాష్ట్రంలో వగటున ఏ గ్రంథం కూడా 1000 ప్రతుల కన్నా ఎక్కువ అమ్మకం అవవు. దీనికి కారణం కొనేవారు లేకకాదు. గ్రంథకర్త సరాసరి కొనేవారివద్దకి తన గ్రంథం అందచేసే వ్యవస్థలేక పోవడం. ఈ పరిస్థితి పైని సూచించిన పథకం ద్వారా మార్పు చెంది, దేశంలో ఎక్కువ గ్రంథాలు అమ్మకం అయ్యే అవకాశం, దీనివల్ల ఎక్కువ గ్రంథాల ప్రచురణ అయ్యే అవకాశం, దీనివల్ల ఎక్కువ మంది గ్రంథాకర్తలు తయారు అయే అవకాశం ఏర్పడుతుంది.

జి. ఎస్. ఎన్. మూర్తి.

"అదృష్టజాతకుడు శ్రీ సంజీవరెడ్డి"

(నిన్నటి సంచిత తరువాయి)

2

జగ్జీవనరాం, చంద్రశేఖర్‌ల కథలు

పేరి కథలు అసలు మొదలయ్యేయే చరన్‌సింగ్ రాజీనామా తదనంతరం. చరన్ సింగ్ రాజీనామా అనంతరం కూడా, జగ్జీవనరాం నాయకత్వం క్రింద గల జనతా పార్టీదే పైచేయి. దాని బలం 205 లేదా 210 దాకా వుంది. 544 మంది గల లోక్‌సభలో జనతాకు కావలసింది కేవలం ఇంకొక 60 మంది మద్దతు మాత్రమే. దానికి వాళ్ళు తీవ్రంగా ప్రయత్నాలుచేస్తున్నారు. కాంగ్రెసు (ఐ) సహకారం లేకుండానే తనకు అధికత్వత ఉందని జగ్జీవనరాం రాష్ట్రపతికి వ్రాశాడు. తక్కిన చరన్‌సింగ్ వలనే అవకాశం ఇవ్వమన్నాడు. మరునాటి రోజున రాష్ట్రపతి భవనం నుండి వచ్చిన ఆదేశం ప్రకారమే రాష్ట్రపతిని కలిశాడు. కర్ణాటక, ఆంధ్రాల నుంచి వచ్చిన కాంగ్రెసు (ఐ) సభ్యుల సహకారం తనకుందని చెప్పారు. తనజాబితా ఇస్తానన్నాడు కూడా. కాని దానికేం తొందరలేదని రాష్ట్రపతి తనతో అన్నాడంటాడు జగ్జీవనరాం.

ఇంకేమంటున్నాడు?"నాకు లోక్‌సభలో మెజారిటీ ఉంటుందని ఋజువయిన గంటలోనే లోక్‌సభను రద్దు చేశాడు. ఆవ్యక్తిని గురించి ఏమనాలి ?"

చో రామస్వామి కథ

ప్రముఖ పత్రికా రచయిత చో రామస్వామి, కలకత్తానుంచి వెలువడే "టెలిగ్రాఫ్" పత్రికలో (జులై 29) తన కథను ప్రచురించాడు. దానిని యథాతథంగా ఇస్తున్నాను—

"మాజీ రాష్ట్రపతి, ఇందిరమ్మ చేతిలో గల పేకముక్కలను గురించిన వివరాలు సరిగ్గా ఇవ్వలేదు కాబట్టి, ఆ వివరాలు ఇవ్వటం నాబోటి పౌరుల ధర్మంగా నేను భావిస్తున్నాను. నాటి ఇందిరమ్మ చేతిలోని తురుపు సంజీవరెడ్డే. రాజనారాయణ్ జోకరు ముక్కయితే, చరన్‌సింగ్ ఏస్ ముక్క. అనుభవజ్ఞురాలైన ఇందిరమ్మ తురుపుముక్క లేని ఆట ఆడనే ఆడదు. సంజీవరెడ్డిని ఆనాడు కక్షదురభిప్రాయాలే నడిపాయి. ("స్నేట్ అండ్ మాట్స్") ఈ విషయాలను గురించి నేను స్వానుభవంతో మాట్లాడగలను.

"ఈ జనతా సంక్షోభానికి అనేక రోజులకు ముందే, సంజీవరెడ్డి మద్రాసు వచ్చినపుడు నేనాయనను రాజభవన్‌లో కలిశాను. దేశాయ్ దేశపు ప్రధానమంత్రిగా ఉండటానికి పనికి రాడని, చరన్‌సింగ్‌కు ఆ బాధ్యత ఇవ్వాలని తనంతటతానే అన్నాడు. . సహజంగానే రాష్ట్రపతియొక్క ఈ దోరణి నాకు షాకిచ్చింది. తాను ఇందిరమ్మ చేతిలో ఒక "టూల్" నన్న సంగతి మరిచి, ఈ పెద్దమనిషి ఇప్పుడు మొరార్జీదేశాయిని ఇందిరమ్మ "టూల్" చేసిందని అంటున్నాడు".

జనతా సంక్షోభాన్ని గురించి చో ఇలా వ్రాశాడు: "జనతా సంక్షోభం రోజుల్లో సంజీవరెడ్డి ఎం. పి లందరితో తానిక మొరార్జీని ఇంకోసారి ప్రభుత్వాన్నేర్పరచమని పిలవబోటం లేదని చెపుతూ వచ్చాడు. అంతవరకూ ఇంకా భిన్నమైన ఆలోచనలలో ఉన్నవారంతా దీనితో జనతా నుంచి "డిఫెక్టు" అయ్యేటట్లు చూశాడు. జగ్జీవనరాం పార్టీ నాయకుడయిన తరువాత ఇంకా "నాస్టీ ట్రిక్" ఆడాడు....."

"అప్పుడు మద్రాసు నుంచి నేను జగ్జీవనరాంతో మా వైపు జరిగినవి తెలుపుకుంటున్నాను. డిఫెక్షన్సు తరువాత కూడా జనతాకు 210బలముంది. అంధ్ర కర్ణాటకం నుంచి కొంత గుంది ఎం. పి లు మద్దతు జగ్జీవనరాం కుంది. నేనూ, రాసిజియన్, ఇంకాకొంతమందిమిత్రులనూ కారంతో,18 మంది బలంగల అన్నా డి. యం. కె. అంతకుముందు మొరార్జీకి సూచనాన్ని ప్రకటించినా, చరన్‌సింగ్ మంత్రివర్గంలో చేరినా, తిరిగి జగ్జీవనరాం నాయకత్వం క్రింద ఉన్న జనతాకు అన్నా డి. యం. కె. మద్దతు కోరదామని నిర్ణయించుకున్నాం.

"నేను ఎం. జి. ఆర్‌ను మద్రాసులో కలిసి మాట్లాడాను. ఆయన దోరణి సుముఖంగా కనిపించింది. వెంటనే వాజపేయీ, సుబ్రమణ్యస్వామి, రవీంద్రవర్మలు జగ్జీవనరాం దూతలుగా మద్రాసు వచ్చారు. మేం నలుగురం ఆనుమ్బు 22 ఉదయం ఎం.జి. ఆర్‌ను కలిశాం. కొంత బుజ్జగింపు తరువాత ఎం. జి. ఆర్. అంగీకరించాడు. ఈ వార్త జగ్జీవనరాంకు పోనుద్వారా తెలియ జేశాం."

వాజపేయీ జగ్జీవనరాంకు పోను చేశాడు. "తాజ్మహల్ రాష్ట్రపతి భవనం నుంచి తిరిగివచ్చానని, రాష్ట్రపతి సాయంకాలందాకా చూస్తానన్నాడని, తొందరపడి ఏమీ చర్య తీసుకోవని తనకు చెప్పాడని, కాబట్టి ఏమీ గాభరా పడవలసిన అవసరం లేదని జగ్జీవనరాం సమాధానం చెప్పాడు. తాను ఆసాయంకాలం లోపుగా తన అధికత్వతను తప్పక ఋజువు చేసుకోగలవని, చెప్పానని, రాష్ట్రపతి అప్పటిదాకా ఆగేందుకు అంగీకరించాడని అన్నాడు."

"వాజపేయీ తన ఈ సంభాషణ వివరాలను చెపుతుండగా, అంతా "అమ్మయ్య" అనుకుంటుండగానే, రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేశాడని ఢిల్లీనుంచి వార్త వచ్చింది.

(ఇంకా వుంది)

—"చాణక్య"

మనసినిమాలు

సొంతమైతేగా

మనసినిమాల్లో హీరోగార్కి, హీరోయిన్‌గార్కి పాటమొదలైనది మొదలు కొని ఆఖరు అయ్యేవరకు దుస్తులు, చెప్పులు, కనీసం 20 అయినా మారిపోతాయి ఎందుచేత.

—గుమ్మలూరి ఉదయభాస్కరరావు, కొంతేరు.

(మనసినిమాలు శీర్షికక్రింద ప్రచురించిన లేఖలు వ్రాసినవారికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక దినపత్రిక పంపుతాము.)

మరి ఎలాపంపుతారు?

లేఖలు

ఆర్యా: 20-7-82 తేదీ నాటి పత్రికలోపడిన ప్రయోజనమేమిటి? అనే లేఖనుచూసి 15-8-82 నాటి పత్రికలో ప్రయోజనం? అని ఆనంద్‌గారు వ్రాసిన లేఖకు సమాధానం వ్రాస్తున్నాను. మంగళగిరినుండి క్రీస్తుకుసంబంధించిన పేపర్లు సాధారణంగా చాలామందికి వస్తుంటాయి. కాని పేపర్‌లలో అడ్రస్‌లుచూసి పంపుతారుఅని రాయడం తప్పుఅనిరాసినారు ఆనంద్‌గారు. మరి పేపర్‌లోచూడనిదే మాఅడ్రస్‌లు వారికెలాతెలుస్తాయి? క్రీస్తుసంఘంవారికి యితరులఅడ్రస్‌లు తెలుసుకొనే మహత్యం ఏమయినావుందా? నా లేఖ పత్రికలోపడినరోజునే అద్భుత మంగళగిరిలో పోస్టుచేసినటు కవరుమీదస్లాంప్ తెలియజేస్తూవుండేది. నాకేకాదు మా మిత్రులకుకూడా యిలాగే పత్రికలో పడిన పూర్తిఅడ్రస్‌కు క్రైస్తవమత పుస్తకాలువచ్చినాయి. మరి పత్రికలో పడిన అడ్రస్‌లుచూసి వ్రాయకపోతే మా అడ్రస్‌లు ఎలాతెలుసుకుని రాస్తున్నారో ఆనంద్‌గారు తెలియజేస్తారా? పేపర్‌లో పడినవారందరికి అలాంటివి రావాలికదా అని రాసినారు. పూర్తి అడ్రస్ వ్రాయనప్పుడు మీకు ఎలా అందుతాయని పంపుతారు? పేర్లనుబట్టి యితరమతస్తులకు మాత్రమే పంపుతున్నారని ఎందుకు అనుకోకూడదు?

—బాదిగ వెంకట్, స్నేహనగర్, కురెళ్ళగూడెం, (వ. గో.)

అన్నారా?

ఆర్యా: 15-8-82 స్వాతంత్ర్య దినోత్సవము రోజున ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుండి వెలువడిన కార్మికుల కార్యక్రమంలో, ఆనాడు నెహ్రూ గారు స్వాతంత్ర్య దినోత్సవ సభలో ప్రసంగించటాన్ని చెప్తూ ఆయన "అర్ధరాత్రి ప్రపంచ మంతా నిద్రపోతున్న సమయంలో మనకు స్వాతంత్రం వచ్చింది" అన్నట్టు చెప్పారు. నిజంగా అయనలా అన్నారా? భూమికి ఒక వైపు అర్ధరాత్రి అయితే ఇంకో వైపు పట్టపగలు కదా?

—ఆర్. వెంకటేశ్వర్, గాంధీ చౌక్ దగ్గర, ఇంటి నెంబరు. 6-1-63, బెల్లంపల్లి (అదిలాబాద్)

శృంగారము నిషేధించాలి

ఆర్యా: ద్వారపురిపండావారితో గోష్ఠి మా శ్రీ జనమునకు కనువిప్పు కలుగజేసినది. తరువాతను ముగ్గురు, నలుగురు వ్రాసిన విమర్శలు విచారం కలుగజేసినవి. పోతరాజుగారి వంటి కవులు తల్లుల వంటి స్త్రీలను నీచ దృష్టితో జూచుట, అపరిణత మనస్తులు కొందరు దానిని మెచ్చుకొనుట సిగ్గుచేటు.

ఎంతయో గొప్పవాడు బలిదక్రవర్తి పవిత్రమైన యజ్ఞదీక్షతో యున్నవాడు, భక్త ప్రహ్లాదుని మనుమడు. అలాటి మహనీయుడు గురువుగారైన శుక్రాచార్యులవారితో "అదిన శ్రీసతి కొప్పుపై...." యనుచు నసభ్యముగా శ్రీ వామనమూర్తి వారి హస్తమును వర్ణించుట శుచి శృంగారమా? వైరాగ్య శృంగారమా? నా నెతి.

పావనమైన గజేంద్ర మోక్షము నందును, వామనావతార ఘట్టము నందును, మరికొన్ని కథల యందును పోతరాజుకవి వ్రాసిన శృంగారపు వ్రాతలకు మన తల వ్రాతయని, తల వంచుకొన వలసినదిపోయి, దాని సమర్థింప బూనుకొనుట అవివేకము కదా!

పురివండావారు చెప్పినవి హేతుయుక్తమైనవి.

భక్త పోతన యనడము, బంగారపు పిచ్చుక యనుట వంటిదని యనిపించుచున్నది.

పవిత్రమైన శ్రీ మద్భాగవతము నుండి ఇట్టి కొరగాని శృంగారపు వ్రాతలను నిషేధింపవలయునని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నాను.

జె సరస్వతి, 23 గాజులవారివీధి, విశాఖపట్నం-530 001.

విదేశాంగ మంత్రి ఎవరు?

ఆర్యా, మన ప్రధాని ఇందిరాగాంధీ మంత్రి వర్గంలో విదేశాంగ శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గారా లేక శ్రీమతి ఇందిరా గాంధీజీయా? అనే అనుమానం నేటి విదేశీ వ్యవహారాల శాఖను పరిశీలించే వారికి కలుగక మానదు. ప్రధాన మంత్రికి అన్ని శాఖలమీద అదుపు ఉండటం అవసరమే. ఆ శాఖపై ప్రాథమిక బాధ్యత. అధికారం దానికి సంబంధించిన మంత్రికి ఉండటం సాధారణం. 1980-81 లో శ్రీ పి.వి.కి ఆ అధికారం, బాధ్యత సంక్రమించినట్లు కల్పించినా 1981-82 లో అమూవాస్య చంద్రునిలా క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. 1982-83 లో విదేశాంగ మంత్రిగా శ్రీ పి. వి. కార్యక్రమాలు కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమయ్యేట్లు కన్పిస్తున్నాయి.

విదేశాంగ వ్యవహారంలో శ్రీమతి గాంధీ బాధ్యతను వ్యక్తపరచడం ముదావహమే అయినా దానిని శ్రీ పి. వి. కే వదలి ఆయన సామర్థ్యమును తెలుసుకోవడం ప్రధాని కర్తవ్యం.

వందాగ్నుల నాగరాజు, గోదావరి ఖని-505 209.

యుద్ధకాండ

మామిడిపూల పద్మనాభస్వామి

19 వ సర్గ

ఏవము క్తస్తు ధర్మజ్ఞః
ప్రత్యువాచ విభీషణః
సముద్రం రాఘవోరాజా
శరణం గంతుమర్హతి 30

భీతస్య గరేణాయం
అప్రమేయో మహోదధిః
కర్తుమర్హతి రామస్య
జ్ఞాత్వాకార్యం మహామతిః 31

అయిద్దరు పెద్దలూ అనినమాటవిని వెంటనే విభీషణుడు సంప్రదాయజ్ఞుడు కనుక ఇలాగన్నాడు.

ఉపాయం వేరే ఏమీ లేదు. ఈ సముద్రం సగరసుతులవల్ల రూపొందింది. గాంభీర్యమునకు తగిన వైశాల్యముగల యీ సముద్రమును మన రఘురాముడు ఉపవసించి ప్రార్థించడం మంచిఉపాయం. పైకి జలమయముగా కనిపించినా యీ వారాశి కర్తవ్యజ్ఞానం కల బుద్ధిమంతుడు,రామునిఉపవాసాన్ని అర్థంచేసుకుని చెయ్యవలసేది తానే చేస్తాడు-

ఏవం విభీషణేనోక్తః
రాక్షసేన విపశ్చితా
అజగామాథ సుగ్రీవో
యత్రరామ స్సలక్ష్మణః 32

చదువుకున్న బుద్ధిమంతుడు విభీషణుడు చెప్పినదివిన్నాడు వానరరాజు సుగ్రీవుడు. ఒక్కక్షణం ఆలోచించాడు. తిన్నగా రామునివద్దకువచ్చాడు- లక్ష్మణుడు అన్నదగ్గరేఉన్నాడు.

తతశ్చాభ్యేతు మారేభే
విభీషణ వచశ్శుభం
సుగ్రీవో విపులగ్రీవ
స్సాగరస్యో పవేశనమ్ 33

విభీషణుడన్నమాట బాగానేఉందన్న అభిప్రాయంసూచిస్తూ సముద్రోపవేశనంగురించి సుగ్రీవుడు రామునితో చెప్పాడు.

(పశేషం)



దినఫలం

14-9-1982 మంగళవారం

శక సం. 1904 భాద్రపదం-23

* మేషం: ఐశ్వర్యసంపాదనకు చేసే ప్రయత్నాలు ఫలవంతంకాగలవు. నూతన వస్తువేకరణకు నూతనంగా కొందరమిత్రులతో చేరుటకు అనుకూల దినం.
* వృషభం: వ్యాపారం ఒడిదుడుకులు లేకుండా సాగటం. అంతోయింతోలాభదాయంకావటం గమనించగలరు

గుంటూరులో విస్తరిస్తున్న వస్త్ర వ్యాపారం

గుంటూరులో వస్త్ర ధారణలో అభివృద్ధి కన్పిస్తున్నదనడానికి లోటూ ఇతర నగరాలకు పోటీగా వస్తున్నవి. అయితే అటు విజయవాడ, అటు చీరాలలో ఈ వ్యాపారం ప్రసిద్ధి గాంచిన విధంగా ఇక్కడ గాంచలేదు

అయితే ఇటీవల కాలంలో దినదినానికీ వస్త్ర వ్యాపారం పుంజుకొంటున్నది. పట్టణంలో మూడువందలకు పైగా వున్న షాపులలో రోజుకు షుమారు రు. 25 వేల కొనుగోలు జరుగుతున్నది. వీటిలో మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్న ఈ వ్యాపార సంస్థలు మరి కొన్ని వేల మందికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉపాధి కల్పిస్తున్నవి.

శ్రీ టి. నరసింహారావు

(కార్యదర్శి)

మాకున్న సమస్యలను వివరించమని గుంటూరు టెక్స్‌టైల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ చింతక్రింది సుబ్బారావునడిగితే "మొత్తం మీద మాకు సమస్యలే లేవు"అని వెంటనే అన్నాడాయన. ఇతర నగరాలలో వలె మెరిసే అద్దాలతో, రంగు రంగుల వస్త్ర తోరణాలతో అందమయిన అమ్మాయిల బొమ్మలతో వినియోగదారుల కళ్లు జిగేల్లనిపించే షాపులు గుంటూరు లో తక్కువే అని చెప్పాలి. శంకర్‌విలాస్, జిన్నా టవర్ ప్రాంతాలలో అటువంటివి షుమారు 5 కి పైగా షాపులు ఉన్నవి. టోకు వ్యాపారులున్న వస్త్ర బజారులో ఈ వ్యాపారం ఎక్కువగా జరుగుతుంది. కొత్త పేట వంటి చోట్ల చిన్న చిన్న కట్‌పీస్ షాపులున్నవి.

వస్త్ర వ్యాపార సంస్థ లందరూసికలి స్థాపించుకున్న 'ది గుంటూరు టెక్స్‌టైల్ డీలర్స్ అసోసియేషన్'లో షుమారు 260 షాపులు సభ్యత్వంకలిగియున్నవి. నగరంలోని 30 కి పైగా యున్నరెడీ మేడ్ షాపులకు ప్రత్యేక సంఘం ఉంది. ఎక్కువగా బొంబాయి, విజయవాడ,చీరాల నుండి వస్త్రాలను టోకుగా కొంటూంటారు.

ప్రకటనల కొరకై ఇదివరలో అంతగా ఖర్చు పెట్టేవారు కాదు. కానీ ఇన్సు డిస్పుడే ఒకరిని మించి మరొకరు కొంగ్రొత్త రీతులలో ప్రకటనలపై వేలాది రూపాయలను ఖర్చు పెడ్తున్నారు. కొందరు వివిధ భారతిలో ప్రకటనలిస్తే, ఒకరు ఫిలిం రీలులో సినిమా హాల్సులో ప్రదర్శిస్తున్నారు. పండుగలకు రంగు రంగుల దీపాలతో అలంకరిస్తున్నారు.

ప్రధాన సమస్యలు

ఇతర రాష్ట్రాల నుండి ప్రవేశించే వస్త్రాలపై "ప్రవేశ పన్ను"ను ప్రవేశ పెట్టాలని ఆ మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించింది. అందువలనే రాష్ట్రంలోని వస్త్ర వ్యాపారులకు షుమార్ రు. 15 కోట్ల పన్నుల భారం పెరుగుతుంది. దీనిని రాష్ట్ర టెక్స్‌టైల్ ఫెడరేషన్‌తో కలసి తమ అసోసియేషన్ ప్రతిఘటించగలమని ప్రధాన కార్యదర్శి శ్రీ కొత్తమాను నరసింహారావు తెలిపారు.

వస్త్రాల మీద మిల్లు ఉత్పత్తి ధరను, ఎక్సైజు డ్యూటీని ముద్రిస్తున్నారు, కానీ రిటైల్ ధరను ముద్రించడం లేదు. ఉత్పత్తి అయి, ఇక్కడి వ్యాపారులకులంటే మధ్యలో డీలర్, సబ్‌డీలర్ వంటి వారు ఉండటం వల్ల ఆ ధరకన్నా ఎక్కువకు కొనుగోలు చేస్తున్నామని ఒక వ్యాపారి అన్నారు. రిటైల్ ధరను ముద్రించక పోవడంలో తాము ఎక్కువ లాభంతో అమ్ముతున్నామని వినియోగదారుడు అపోహ పడుతున్నాడని ఆయన చెప్పాడు.

చీరలు, కట్‌పీస్‌ల కొలతలు మిల్లు వారు ముద్రించినదాని కన్నా .10 లేదా .20 తక్కువగా ఉంటూంటాయి.అంటే 5 మీటర్ల చీర వాస్తవానికి 4.90 లేదా 4.80 మీటర్లు యుండవచ్చు. అటువంటప్పుడు తమ తప్పు లేక పోయిననూ తూనికల విభాగం వారు తక్కువ కొంతలున్నందుకు తమ మీద కేసులను పెడుతున్నారని ఒక వ్యాపారి చెప్పాడు.

ఉద్యోగుల సంక్షేమం

తమ వద్ద పని చేసే ఉద్యోగస్తులందరకూ వ్యాపారు లందరూ ఇంచుమించుగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను ఇస్తున్నారని, కొందరు ఎక్కువ కూడా ఇస్తున్నారని అసోసియేషన్ వారు చెప్పారు. షాపులో పని చేసే వారికి నెలకు కనీసం రు. 355 లభిస్తుందట. సేల్స్‌మన్‌లలో కొందరికి నెలకు రు. 1000 వరకూ లభిస్తుందని అంటున్నారు.

అయితే డీలర్స్ అసోసియేషన్ ఇంత వరకూ వ్యాపారస్తుల సాధక బాధకాల గురించే ఆలోచిస్తోందని, తమ వద్ద పని చేసే వారి సంక్షేమం గురించి ఏమీ ఆలోచించడం లేదని ఉద్యోగస్తులలో నిరాశ కనిపిస్తున్నది.

కాలనీ నిర్మాణం

వస్త్ర వ్యాపారుల ఇళ్ళ నిర్మాణానికై తెనాలి రోడ్డులో 34 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. వస్త్ర వ్యాపారుల సహకార గృహ నిర్మాణ సొసైటీ పేరుతో ఆ స్థలాన్ని ఇటీవలనే రిజిస్టర్ చేసినట్లు

శ్రీ చింతక్రింది సుబ్బారావు

(అధ్యక్షుడు)

సొసైటీ కార్యదర్శి శ్రీ మూర్ల వెంకట కోటేశ్వరరావు తెలిపారు. బహుశా రాష్ట్రములో ఇటువంటి ప్రయత్నం ఇదే ప్రథమం కావచ్చు.

ఈ కాలనీలో 300 మంది సభ్యులకు స్థలాలను కేటాయిస్తున్నారు. వారికి ఇళ్ళను నిర్మించి ఇచ్చే విషయం కూడా ఆలోచిస్తున్నామని అధ్యక్షుడు శ్రీ చింతక్రింది సుబ్బారావు అన్నారు. నగరంలో కూడలి ప్రదేశంలో స్థలం సేకరించి ఒక కళ్యాణ మండపం నిర్మించడానికి ప్రయత్నిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

— చలసాని నరేంద్ర.



కొత్త రకంగా తీర్చిదిద్దిన బట్టల షాపులు ....



లెనిన్‌గ్రాడ్‌లోని పెద్ద వీధి నెవెస్కీ ప్రాస్పెక్ట్‌లోని ట్రాఫిక్ ఐలండు, వీధిలోని విశాలమైన భాగం. ఫుట్ పాత్ మీద తప్ప జనం అడుగు క్రింద వెయ్యరు. వారికి ఆ అవసరమూ లేదు.

(నిన్నటి సంచిక తరువాయి)

15

నాకు "యూరీ" స్నేహితులకిమాత్రం "యూనా" లెనిన్‌గ్రాడ్ హోటలు నుంచి, పీటర్ ప్యాలస్, పుష్కిన్ గ్రామాలు చూడటానికి వెళ్లినప్పుడు గైడుగావచ్చి పరిచయం అయినాడు. మేం 'నేవా' నదికి ఎదురుగా ఒకప్పుడు లైట్‌హవుస్‌గా ఉపయోగపడిన అలెగ్జాండర్ థిగ్రేట్ స్మారక స్తంభం వేపు చూస్తూ "బస్" కోసం ఎదురు చూస్తూ నిలబడినపుడు— ఎన్నో యన్‌టూరిస్ట్‌సెట్ సేయింగ్ బస్సుల మధ్య కాకీ ఫ్యాంట్, అకుపచ్చని రంగు కాకీ షర్టు వేసుకుని యింపు మించు సోల్జర్‌లాగా కనపడుతూ, గుప్పు గుప్పున సిగరెట్ పొగవదుల్తూ చాలా స్టయిల్‌గా నిలబడ్డ యువకుడు నన్నాకర్షించాడు. అరడుగుల పొడగరి.... యింకా వో అంగుళం రెండు అంగుళాలు మాదే.... సలాక లాగ వున్నాడు మేం బస్‌లోకి ఎక్కి కూర్చున్నాం.... "మన మిత్రుడు" కొంతకాలం లెనిన్‌గ్రాడులో ట్రయినింగు అయినాడుట లోగడ — అంచేత యీ ప్రాంతాలన్నీ కూడా తనకి కొంచెం "బోరు" అని వెనక్కి తూర్చున్నాడు. నేను కిటికీఅద్దం దగ్గరిగా కూర్చున్నాను. పైంచిగైడు ఒక అమ్మాయి.... ఫ్రెంచి కావాల్సిన వాళ్లంతా ఒక దగ్గర చేరారు. నా వెనుకాతల తెల్లగావున్న యిండియన్ అతనే తీసుకుని కౌంటర్‌లో యిచ్చి "నెంటర్" నోట్ చేసుకున్నాడు...

"పుష్కిన్" విగ్రహం దగ్గర ఆగగానే సిగరెట్ ముట్టించాడు.... బస్సులో సిగరెట్‌లు కాల్చరాదుగా? "కాల్చరాదు" అంటే యింక కాల్చరాదు అనే అర్థం. యెవ్వరూ కాల్చేవాడు కాదు... ఆ దేశంలో....

జర్మన్‌లు లెనిన్‌గ్రాడ్ నగరాన్ని చక్ర బంధం చేసిన సరిహద్దు 'లైను' మీపించాడు. పుష్కిన్ విగ్రహాన్నీ కావాలనే వాళ్లు తుపాకులతోకొట్టి పాడు చేశారు అంటాడు గైడ్ యూరీ : పీటర్ ప్యాలస్'లో మళ్లీ మేం చేటలం తేసి తోళ్లవేసుకున్నాం. ఒక బొమ్మగాడు లోపల బాగా జనం ఉన్నారు అగమంది. అంటే అవిదే "గేట్ వువన్". 'యూరీ' సిగరెట్ కాల్చారు మళ్లీ 17, 18 సంవత్సరాల యువకుడు యింత చేటుగా ధూమపానం చెయ్యటం నాకాశ్చర్యం వేసింది. మన మిత్రుడు [నాదు బాసీ] బస్ దగ్గరే వుండి పోయాడు.... నాకు ట్రాన్సీ లేటర్ అవసరం లేదుగా.... అతను ధూమపానం చెయ్యటం కోసమే ఉండిపోయాడు...

మా "బ్యాచ్"లో స్యాంటుస్పేటర్ వేసుకున్న మరో అమెరిక లేడీ వుంది. మార్లిన్ మన్రో "టచ్" యిస్తూ హెయిర్‌స్టయిలు చేసుకున్నది. జుట్టు కూడా బంగారం రంగే.... వాళ్ల అమ్మాయి జీన్స్‌లో ఉంది... (బ్రూనెట్) అంటే నల్లజుట్టు "పోనీ టైల్" కట్టుకుంది. అమెరికన్‌లు సందడి మనుషులు (అమెరికా మనకి సినిమాల్లో అధునిక సాహిత్యంలో వార్తల్లో బొమ్మల్లో చాలా పరిచయమే కదా)

పీటర్ ప్యాలస్ అద్భుతంగా వుంది.... మొదట హాలులో గోడలకి 12 అడుగుల ఎత్తువున్న పెద్ద పెద్ద పాలరాతి విగ్రహాలున్నాయి. ఇవన్నీ వారభలాలు చూసుకుంటే తప్ప తోచని మన యిండియన్స్‌కి సువరిచితమైన బొమ్మలే.... మేషాశి,వృషభరాశి.... వగైరా రాసుల బొమ్మలు... ఇవి వున్న హాలులో నుంచి. పైకి మెట్లు న్నాయి— గ్రీకు రోమన్ ఈజిప్టియన్ పాలరాతి బొమ్మలన్నీ కొన్ని బహుమతులు మరికొన్ని యుద్ధాల్లో కొట్టుకొచ్చినవి యివన్నీ యీ మందిరంలోనే ఉన్నాయి — దీని ద్వారా లన్నీ బంగారం పులామా చేసిన రేకుతో తాపడం చేసి వున్నాయి. క్రింద నేలఅంతా కొన్నిచోట్ల చరిదేశం అయిన రష్యాలో వుండే మాదిరిగా, చెక్కలతోనే వున్నాయిగాని. మరికొన్ని చోట్ల అద్భుతమైన డిజైనులున్న పాలరాతితో వున్నాయి — రకరకలా గడియారాలు, ప్రతివాటికి బంగారు వెండి దంతం అలంకరణలు.... జార్ చక్రవర్తుల పైభవాన్ని చాటేవిగానే వున్నాయి. "డ్రాయింగు రూము"లు రెండు రకాలు ఒకటి చక్రవర్తి గారి కోసం వచ్చిన వారిని అతని అసిస్టెంటులు ముందుగా కూర్చోబెట్టి విషయం కనుక్కొని పంపేటందుకు గాను వున్నది. రెండోది ప్రభువులు అతిథులను కలుసుకొనేది.... రెండోది కళ్లు జిగేల్ మనిపించే కోభకోవున్నది. యుద్ధంలో చాలా వరకు దెబ్బతిన్న దీన్ని పునరుద్ధరించి సాంకేతికంగా, అప్పటి స్థితికి తీసుకువచ్చి యిప్పుడు జార్ చక్రవర్తి వుంటే ఎలా వుంటుందో అలాగే చేశారు. అమెరికన్ మహిళకి నాకన్న సందేహాలుఎక్కువ. "యూరీ" గదును తుర్రాడు, మనకి అక్కరలేని కాథరిన్ "రెండు" యివాన్ ది టెర్రిబిల్ వగైరాల పేర్లు చెప్పి అడిగిన దాన్ని చెప్పకుండా దాటిపేసేవాడు. భోజన మందిరంలోకి వెళ్లాం... అది రాజ అతిథులు విందారగించే హాలు— 80 మంది నుంచి 100 మందికి చాలినంత పైకప్పు చాలా ఎత్తున ఉంది ఆకాశమే అన్నట్లు క్రిమ కలిగించే విధంగా నీలం రంగు వేసి వుంది.... యిక్కడ అమెరికన్ మహిళ "పాపురాయి" కుర్‌కురావాలు చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేసింది. "ఇష్" అన్నాడు గైడు.... ముక్కున వేలు వేసుకొంటూ వారించాడు...అమె కుమార్తెకు వైట్‌హవుస్ గురించి చెబుతోంది.... వెంటనే యూరీ "యిది పీటర్ ప్యాలెస్; వైట్‌హవుస్ కాదు. యిక్కడ దయచేసి కాస్త నిశబ్దంగా ఉండండి" అన్నాడు.

కయన మందిరాలు, లైబ్రరీ గదీ అవీ చూస్తూ అందులో వున్న తైలవర్ణ చిత్రాలు, మేజా మీదగల వెండి బంగారం బొమ్మలు అవి చూస్తూ ఒక గంటసేపు బైట ప్రపంచాన్ని మరిచిపోయాం. ఆ ప్యాలెస్ బయట యిప్పుడు సోషలిస్టు రష్యాదేశం వుంది అన్న సంగతే స్ఫురణకి రానంత మరో ప్రపంచం అది....

(ఇంకా వుంది)

మరిచిపోలేని 2 వారాలు

రష్యా యాత్రానందం

— వీ రా జీ

డైలీ సీరియల్

లాంటి మధ్య వయస్కుడు ప్రక్కనే అతని "దారసాని" భార్య కూర్చున్నారు. తర్వాత తెలిసింది. వాళ్లిద్దరూ యెప్పుడో సెటిల్ అయిపోయిన యిండియన్ అమెరికన్ పెళ్లాంతో మన "యాన"లోనే యింగ్లీషుమాట్లాడుతున్నాడు కనుక నాకు కుతూహలం కలిగింది.

స్టయిలిష్‌గా సిగరెట్ కాలుస్తున్న యూరా మాకు గైడు అని తర్వాత తెలిసింది.... మా టిక్కెట్ అన్నీ యీయనే చేశారు. ఈ విషయం సభా ముఖంగా ప్రస్తావనకు రాగానే జిల్లా కలెక్టర్ శ్రీ రమాకాంత రెడ్డి ఇటువంటి బహుముఖ సేవలను చేస్తున్న సంస్థకు స్వంత భవనం తప్పక ఉండాలని చెప్పి, విరాళాలను ప్రకటించవలసినదిగా అక్కడ దాతలను కోరారు.

వెంటనే సిద్ధార్థ విద్యాసంస్థల కార్యదర్శి శ్రీ వై. వి. రావు. శ్రీ ఎస్. విష్ణువర్ధనరావ్ శ్రీ జి. మంగరాజు తలా పదహేను వందల రూపాయల విరాళాలను ప్రకటించారు. సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ రాజా రామమోహనరావ్ అయిదు వందల రూపాయల విరాళాన్ని ప్రకటించారు

సిద్ధార్థ విద్యా సంస్థల కార్యదర్శి శ్రీ వై. వి. రావ్ సావనీర్‌ను ఆవిష్కరించారు సంస సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. సి చక్రవర్తి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ప్రదర్శనలోని చిత్రాల సమీక్ష

ఈ ప్రదర్శనలో సాంప్రదాయ అధునిక కళారీతులలోనివి ప్రదర్శనకు ఎన్నిక చేయబడిన 62 కళాఖండాలు ప్రదర్శింపబడ్డాయి. శ్రీ వై. జి. సన్యాసిరావు చిత్రించిన "పెండ్లి పిలుపు" చిత్రంలో రంగుల కలయిక, చిత్రించిన శైలి చూడముచ్చటగా ఉంది. అత్యుత్తమ బహుమతిపొందిన "రేవ్" శ్రీ నాగవర్ధనరావ్ చిత్రించారు. నలుపు తెలుపు వర్ణాలలో చిత్రించిన ఈ చిత్రం మనిషి మానిసి ప్రత్యేక శైలి. చక్కని రంగుల మేళవింపులతో అధునిక రీతిలో చక్కగా చిత్రీకరించబడింది శ్రీమతి ఎస్. మేరీ చిత్రించిన "ది వైట్ హార్స్" సున్నితమైన రంగుల కలయికి గీతలతో భావ స్వరూప స్వభావాలను వెల్లడించడం వారి ప్రతిభకు నిదర్శనం. శ్రీ కె. శేషగిరి రావ్ "పెయింటింగ్-81" అధునిక ప్రసాద్ ప్రకటించిన అయిదువందల రూపాయల నగదు బహుమతిని శ్రీ ఎమ్. ఎస్. మూర్తికి, అకాడమీ ప్రకటించిన మూడువందల రూపాయల బహుమతిని శ్రీ ఎస్. ఎస్. వరప్రసాద్‌కు అందచేశారు.

[జ. వి.]

మొదటి బహుమతి రూ. 500 లు పొందిన చిత్రం

కళాకారుడు : డి. నాగవర్ధనరావు (గుంటూరు)

విజయవాడలో చిత్రకళా ప్రదర్శన

ఆంధ్ర అకాడమీ అఫ్ ఆర్ట్స్ 18 వ వార్షిక చిత్ర శిల్పకళా ప్రదర్శనం ఆగస్టు నెలాఖరున ప్రారంభమైంది. సిద్ధార్థ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ రాజా రామ మోహనరావు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ రమాకాంతరెడ్డి ప్రభుత్వ పరంగా అకాడమీకి తమ పూర్తి సహకారాన్ని అందచేస్తామనీ ప్రకటించారు.

అకాడమీ గౌరవ కార్యదర్శి శ్రీ ఎమ్ ఎస్. మూర్తి తన నివేదికలో ఈ అకాడమీ ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ; లలితకళా అకాడమి, న్యూఢిల్లీవారిచే గుర్తించబడిందని, సంస్థ 1961 లో ప్రారంభమైనదని, కేవలం వార్షిక చిత్రకళా ప్రదర్శనలే కాక ప్రజలలో కళ ద్వారా చైతన్యం తీసుకురావడానికి కళాకారులను ప్రోత్సహించడానికి సోలో ఎగ్జిబిషన్, డిమాన్‌స్ట్రేటివ్ లెక్చర్స్ నిర్వహించే స్థామని పేర్కొన్నారు.

అకాడమికి స్వంత భవనం లేదనీ, స్వంత భవనానికి గాని జిల్లా అధికార్లు 20 సెంట్ల భూమి విజయవాడలో కేటాయించారనీ తగిన ఆర్థిక వనరులులేక భవన నిర్మాణం జరగలేదని చెప్పారు. మ్యూచింగ్ గ్రాంట్ చూపిస్తే ఒక లక్షరూపాయలు విరాళం రాష్ట్రకళా అకాడమి కేటాయించినదనీ చెప్పారు. ఈ విషయం సభా ముఖంగా ప్రస్తావనకు రాగానే జిల్లా కలెక్టర్ శ్రీ రమాకాంత రెడ్డి ఇటువంటి బహుముఖ సేవలను చేస్తున్న సంస్థకు స్వంత భవనం తప్పక ఉండాలని చెప్పి, విరాళాలను ప్రకటించవలసినదిగా అక్కడ దాతలను కోరారు.

వెంటనే సిద్ధార్థ విద్యాసంస్థల కార్యదర్శి శ్రీ వై. వి. రావు. శ్రీ ఎస్. విష్ణువర్ధనరావ్ శ్రీ జి. మంగరాజు తలా పదహేను వందల రూపాయల విరాళాలను ప్రకటించారు. సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ రాజా రామమోహనరావ్ అయిదు వందల రూపాయల విరాళాన్ని ప్రకటించారు

సిద్ధార్థ విద్యా సంస్థల కార్యదర్శి శ్రీ వై. వి. రావ్ సావనీర్‌ను ఆవిష్కరించారు సంస సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. సి చక్రవర్తి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ప్రదర్శనలోని చిత్రాల సమీక్ష

ఈ ప్రదర్శనలో సాంప్రదాయ అధునిక కళారీతులలోనివి ప్రదర్శనకు ఎన్నిక చేయబడిన 62 కళాఖండాలు ప్రదర్శింపబడ్డాయి. శ్రీ వై. జి. సన్యాసిరావు చిత్రించిన "పెండ్లి పిలుపు" చిత్రంలో రంగుల కలయిక, చిత్రించిన శైలి చూడముచ్చటగా ఉంది. అత్యుత్తమ బహుమతిపొందిన "రేవ్" శ్రీ నాగవర్ధనరావ్ చిత్రించారు. నలుపు తెలుపు వర్ణాలలో చిత్రించిన ఈ చిత్రం మనిషి మానిసి



ప్రత్యేక అవార్డు యిచ్చి అకాడమీ రూ. 500 లకు కొనుగోలుచేసిన చిత్రం

చిత్రకారుడు : ఎం. ఎస్ మూర్తి

పోకడలతో చక్కని రంగులు మేళవింపబడిన చిత్రం.

కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ రమాకాంత రెడ్డి బహుమతి పొందిన చిత్రాల కళాకారులకు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ నాగవర్ధన్‌రావ్‌కు అయిదు వందల రూపాయలు. శ్రీ వై. జి. సన్యాసిరావ్‌కు. శ్రీమతి ఎస్. మేరీ, శ్రీ ఎస్. విజయకుమార్. శ్రీ కె. శేషగిరిరావ్‌లకు మూడువందల రూపాయల చొ॥న అందచేశారు. శ్రీ కె. జె. ఎన్.

కవితా సిందూరం :

(వేముగంటి నరసింహాచార్యులు, సాహితీ కానమండలి,సిద్ధిపేట పుటలు 52. వెల: రూ.3. ప్రతులకు శ్రీనివాస బుక్ డిపో, 6వ రోడ్,సిద్ధిపేట,మెదక్ జిల్లా-502103

శ్రీ వేముగంటి వారు కవిగా, సమీక్షకులుగా సాహిత్యలోకానికి చిరపరిచితులు. వీరి కవిత్వం వచనం, గేయం, మనన కవిత అనే త్రివిధాలలో సంచరించిన ఒక త్రివేణీసంగమం—1945 లో 'కవితాకాళి'ని సందించిన వీరి కవితా వధూటి ఇప్పుడు ప్రౌఢ. లక్షణం వీరి పద్య కవితలో ప్రతిధ్వనిస్తుంది

డా దాశరథిగారన్నట్లు వీరి ఇంటిపేరు వేణు. కలం కంటిలో తీపి.

ఋతులపురిటి రోవులలో
దురపిల్ల ఉమోగర్భిణి
దెసలల్లో వే వెల్లిం
వసిపోవను ప్రవసిస్తుంది (పు 21)

వే సూర్యోదయాన్ని గూర్చిన వీరి పద త్రంలో భాష, భావం ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నట్లనిపిస్తుంది

అలాగే—

హృదయ వీణా విధాత తంత్రీమనోహర స్వరములు ప్రాణశ్రుతి ప్రస్తరములు
విశ్వమానవ చైతన్య విస్తరములు
అక్షరములకుశక్తియై అంజలితు(పు43)

అనడంలో వీరి పాండిత్య ప్రకర్ష.

'విదత పాలకడలి వెదలించు తరగల
నురుగుచాలు మిసిమి పెరుగు జాలు
సొరగంధమొలకలు పారిజాతపు పూలు
అక్షయపువరాలు అక్షరాలు (పు 43)

అనడంలో వీరి తెలుగునుడికారం ప్రస్ఫుటం. 'కరుణాలహరి', 'అంతర్వాణి', 'అమృత సేతువు' వంటి శీర్షికల క్రింది పద్యాలు కడు హృద్యాలు, అనవద్యాలు.

నరసింహాచార్యుల వారి చూపు ఎప్పుడూ 'భవిష్యత్తు'లోని 'శుభోదయం' కోసమే 'కొడిగట్టిన మానవతా జ్యోతిశ్శకలాలను ఉజ్వలితం చేయాలనే'! 'వేముగంటి' వారి వ్యథ ఎప్పుడూ 'పేదల కన్నీటి కణములందు నొయు వెచ్చని గుసగుసల్ తెలియనైతి' కవితలే ఎక్కువ ఇందులో.

గంధసమీక్ష

నరసింహారావు! నీరి ఆకాంక్ష 'నవతను పాలించే మానవతను వెలిగించాలి' అని. 'వెన్నెల కన్నులు'తో 'చీకటి తొలగించాలి' అనీ 'పువ్వుల నవ్వుల'తో 'స్నేహ సుగంధం చిలికించాలి' అనీ వీరి ఆశయం. ప్రాత క్రొత్తల మేలుకలయికగా రూపులు దిద్దుకున్న ఈ కవితా సింధూరంలో చీకటి రొమ్ము, కోర్కెల ముళ్ళు, సంజవాకిళ్లు గుండెపాదు, భావాల సూది వంటి పదబంధాలు కవితా సుగంధాలు. అందుకే వీరి మాటలు తేనె పూటలు తెలుగు తీపి మాటలు.

సుష్మిత్తి నుంచి మేలుకో!

(శ్రీమతితాందా అశోక వర్ధన్. పుటలు 104. వెలరూ.6. ప్రతులకు: వంశీ ఆర్ట్ థియేటర్స్, న్యూ నల్లకుంట, హైదరాబాద్-500041. లేదా దేశీ పబ్లిషర్స్, నారాయణ గూడ, హైదరాబాద్—500029.)

శారదా అశోకవర్ధన్ గారి పేలు నవలా రచయిత్రిగా ప్రసిద్ధమే! అయితే వీరి మధ్య కవయిత్రిగా రూపొందడం సంతోషించదగిన విషయం. దానికి నిదర్శనమే ఈ వచన కవితా సంకలనం.

నేటి సమాజం ఒక విషవలయం. ఎక్కడ చూచినా హృదయవిదారకమైన దృశ్యాలూ మానవత్వం ఉన్నవాడి రక్తం ఉడుకెత్తించే సంఘటనలు, కవితావేశంగల ఏవ్యక్తినీ చూస్తూ పూరుకోడు. ఆలాగే శారదగారి హృదయస్పందనకు ఈ వాస్తవ లోకమే ప్రేరణ. పొంగి పొరలిన ఆవేశ స్వరూప సఫలమే ఈ 42 కవితచిత్రణ. ఏ పుట తెరచిచూచినా ఆమెను నలువైపుల కదిలించిన సంఘటనలే ప్రత్యక్షానువులాయి. ఏ వండర్కో పబ్బానికో దేశంలో జరిగే తద్దినాల్లాంటి ఉత్సవాలకో ఆ విషయాలను వల్లెవేస్తూ వ్రాసిన కవితలే ఎక్కువ ఇందులో.

ఆ. శారదిగారన్నట్లు ఈమె కవితలో అర్థంగాని శబ్దాలు చాలా అరుదు. పటిత గుండెకు సూటిగా తన భావాన్ని అందించడమే ఈమె ధ్యేయం. నిద్రాణంగా ఉన్న యువతరాన్ని మాటల కొరడాలతో సుషుప్తి నుంచి మేలుకొలిపి, విశ్వ మానవ శ్రేయస్సును కలిగించడమే ఈమె లక్ష్యం. అందుకే

"ఎదురు తిరగడమే నీ ధర్మం
అదేకావాలి నీ ధ్యేయం" అనీ

ప్రస్తుత పరిస్థితిలో ఏనుక్రీస్తు కాదు 'కాల భైరవుడూ' 'వీరభద్రుడు' కావాలనీ చెప్పి—

నీవు తలుచుకుంటే
నీ కండరాలబలంతో కొండల్ని పిండగలవు.
నింగికీ నేలకీ నిచ్చెనలు వేయగలవు
లే మనిషి! ఎంతకాలం నిద్రసుషుప్తి!
మేల్కొని తెలుసుకో నీ శక్తి
లే . . . లే . . . లే . . . .!

అని ప్రబోధించింది.

ధర్మాన్ని 'స్వాహా' చేస్తున్న 'స్వార్థం', 'విద్రపోతున్న నీతి జాతి' 'అర్థనగ్నుల ప్రదర్శనలు ఎండిన గుండెల నందించే ఎడారి గుండెలు, బాధితాగ పెండింగు ఫైళ్లతో చెనుగులాడే గుమాస్తా, 'పెద్దకారులోంచి అలసటగా దిగుతూన్న ఒయ్యారి' అన్యాయాన్ని అరికట్టడానికి లెదురు తున్న స్వాతంత్ర్యం తెచ్చింది రాచురాజ్యం కాక 'కామరాజ్యం' దేవతా వస్త్రాలు ధరించిన నాగరికత, — ఇవీ ఈ 'రచయిత్రి'ని 'కవయిత్రి'గా మార్చిన విషయాలు.

అయినా చీక రాత్రి లది అర్ధరాత్రి. అమావాస్య రాత్రి. నిశ్శబ్దం రాక్షసిలా నాట్యం చేస్తోంది. ఆకాశం వంగగొంగలి పుకుని నడుకుంది . . . (పు . . . వంటి పాత వాసులూ, కుంటి, గుడ్డి, చీడ బిక్కీల వంటి అభాగ్యుల చూసి కన్నీరు కార్చే మనిషి ఏ సస్థద్వారా . . . వాస్తు చేయూలో ద్వామని ముందు కొచ్చినా . . . కొట్టుమిట్టాడుతున్నాడు (పు 75) వంటి పూర్తి కవితా దోరణులు అక్కడక్కడా ఉన్నాయి.

కాని —

'రవ్వలు పొదిగిన బంగారుతీగలతో
అందంగా చేసిన నగలా
చుక్కల ముగ్గులు, తెల్లని నున్నపు
గీతల మధ్య భగధగా మెరుస్తున్నాయి'

(పు 32) వంటి 'తలపుల పందిళ్ళు' పాటుకుని అలరిస్తాయి.

— శివలెంక ప్రకాశరావు.

వంటింటి సాహిత్యం

(హాస్య కవితలు)

ఆసురాజేంద్ర. వెల : 11—ప్రతులకు : ఎక్స్‌రే పబ్లిషర్స్, కొల్లూరి అవుస్, అమలాపురం—533202.

వంటింటి సాహిత్యం అనేపేరుతో ఆసురాజేంద్రగారు హాస్యభరితమైన మినీ కవితలను కొన్నిటిని వెలయించారు. ఈ మినీ కవితల్లో, ఇతివృత్తం వంటిల్లు. వంటింట్లో జరిగే అనేక కార్యకలాపాలపై యీయన మినీ కవిత్వం దాడిచేసింది. ఇది కవిత్వమా ! కవిత్వం యొక్క అభినమా ! అన్న చర్చ ఇక్కడ అనవసరం. వంటిళ్లే జీవితంగా భరించే గృహిణులకు 'ఆసురాజేంద్రగారు ఈ పుస్తకాన్ని సమర్పించారు. మినీకవిత నేడు కొంత ఉద్యమరూపం కూడ పుంజుకుంది అంటున్న కొల్లూరి వారి వాక్యానికి ఇది మంచి ఉదాహరణ :

గ్లాసు
దానిపేను
దానిస్లేను
రెండు పెదాల మధ్య స్పేసు '

''మూకుడు
పొకుడు కడతానంటె
ఒళ్ళు హూనం చేస్తానంటుంది
అట్లకాడ అరిచేత్తో..."

ఇదీ కవిత్వం, దీనికో ఉద్యమం.

— టి. యల్. కాంతారావు

పల్లెసీమ శీర్షికకు రచనను పంపేవారు జతపరచవలసిన కూపన్

..... కత్తిరించాలి .....

పేరు.....

చిరునామా.....

.....

.....

ఊరు.....

.....

జిల్లా..... పిన్.....

నెల్లూరుజిల్లాలో ఈ ఏడాది 39హత్యలు, 9బందిపోట్లు

నెల్లూరు,సెప్టెంబరు 13 : నెల్లూరు జిల్లాలో ఈ ఏడాదిలో ఆగస్టు 31 వరకు 39 హత్యలు, 9 బందిపోటు దొంగతనాలు, 16 దోపిడీలు, 180కత్తిలో దొంగతనాలు, 531సాధారణ దొంగతనాలు, 24 పశువుల దొంగతనాలు, 136 దొమ్మీలు, 5 ఆస్తి మారణాలు, 3 మానభంగాలు, 13 విశ్వాస ఘాతుకాలు, 3 దొంగనోట్ల కేసులు, 336 గుడిసెలకు సంబంధించిన కేసులు, 558 ఇతర కేసులు మొత్తం 1870 కేసులు నమోదయ్యాయని పోలీసుసూపరింటెండెంట్ శ్రీ ఎ.హనుమంతరెడ్డి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఇందులో అన్నిటికు సంబంధించిన కేసులలో మొత్తం 17,37,663 రూపాయలు దొంగిలించబడగా 12,79,611రూపాయలు తిరిగి స్వాధీనంచేసుకోవడంజరిగిందని ఆయన అన్నారు. 321కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయి. 40కేసుల్లో నిందితులు నిర్దోషులుగా వదిలివేయబడ్డారు. 78 కేసులు ఆనూజీ చిక్కనివిగా పరిగణించబడ్డాయి. 1109 కేసులు విచారణలో ఉన్నాయి.

నెల్లూరు పట్టణంలోను,ఇతర ప్రాంతాలలోను రవుడీ శక్తులను అణచివేయడం కోసంతూనెల 23మంది రవుడీలపై ముందు జాగ్రత్త చర్య తీసుకోబడిందని సూపరింటెండెంట్ వెల్లడించారు.

దొంగలు సాధారణంగా తాలాలు వేసిఉన్న ఇళ్లలోనే దొంగతనాలు చేస్తారని. అందువల్ల నెల్లూరు, గుంటూరు,కావలి పట్టణాలలోని పౌరులు తమ ఇళ్లకు తాళం వేసి పరోళ్లూరుకువెడుతున్నప్పుడు ఆవిషయం దగ్గరలోని పోలీసులకు తెలియజేస్తే,ఆ ఇంటిపై పోలీసులుఒక కన్ను వేసిఉంచడం సాధ్యమవుతుందని ఆయన సేల్కొన్నారు.

ఆగస్టులోజరిగిన కొన్ని నేరాలకు సంబంధించిన దోషులను ఆగస్టు30న కనుగొనడం జరిగిందని ఆయన తెలిపారు.

బిట్రగుంటకు చెందిన తమ్మిశెట్టి నాగేశ్వరరావును పోలీసులు అరెస్టుచేసి 13వేల రూపాయల విలువైనఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ పేనమూరు గోపాలకృష్ణారెడ్డి. డి.సి.ఎం. హెడ్‌కానిస్టేబిల్ శ్రీ వెంకటస్వామిఇంట్లోను ఈ వస్తువులు దొంగిలించబడ్డాయి. ఈ కేసులు 1982జూలైలో నమోదయ్యాయి.

ఆగస్టు 31వ తేదీన బిట్రగుంటకు చెందినపాత నేరస్తుడు మల్లిరాజును అరెస్టు చేసి అతని వద్దనుంచి 9వేల రూపాయల విలువైన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులోకొన్ని నగలు మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎల్. ఎల్. రెడ్డి ఇంటి నుంచి, కొన్ని సి.ఐ.డి. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్.ఇయూమ్ నుంచి అపహరించబడ్డాయి.

ఆగస్టు 7వ తేదీన తెనాలికి చెందిన నల్లబోతులవెంకటేశ్వర్లు అనే 20 సంవత్సరాల యువకుని నెల్లూరు వార్ట్ స్టేషన్ అరెస్టు చేసి 15వేల రూపాయల విలువయిన, 13 నవరసుల బంగారునగలను స్వాధీనం చేసుకున్నారు.

సెప్టెంబరు 5వ తేదీన ఆత్మకూరు పోలీసులు, వైర్ల దొంగతనాలు చేసే షేక్ లాలా సాహెబ్, షేక్ మహబూబ్, షేక్ భాజామొహిద్దీన్‌లను అరెస్టు చేశారు. వీరు నెల్లూరు జిల్లా గుంటర్లపాడు గ్రామానికి చెందినవారు. వారి నుంచి 2400 రూపాయల విలువయిన అస్తులు స్వాధీనం చేసుకున్నారు. కాంతం గురవయ్య అనే వైర్ల దొంగను సెప్టెంబరు 4వ తేదీన అరెస్టు చేసి పదివేల రూపాయల విలువైన వైరును స్వాధీనం చేసుకున్నారు.

ఒంగోలు జిల్లాపరిషత్ అధ్యక్షుని కారు దొంగిలించబడగా కొడవలూరు సబ్ ఇన్‌స్పెక్టరు దానిని వెదికి పట్టుకున్నారు.

సంతపేటలోజరిగిన దొంగతనంలో సంబంధం ఉన్న ఆరణి విజయను పోలీసులు ఆగస్టు 15న అరెస్టు చేసి 300 రూపాయల విలువైన ట్రాన్సిస్టరును స్వాధీనం చేసుకున్నారు.

1928 ఆగస్టునెలలో కావ్వూరు సర్కిల్‌లో స్థానికులు కాని దేవరాజు, పిడుగు సుబ్బారాయుడు, స్థానికులయిన షేక్ సాబ్‌జాన్, జగిడం లక్ష్మయ్య, తోటబాబు, షేక్ భాజా మియాలను పోలీసులు అరెస్టు చేసి వారివద్దనుంచి 41వేల రూపాయలవిలువయిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

నెల్లూరు పోలీసులు ఏడుగురు స్థానికులు కాని దొంగలను, ఏడుగురు స్థానికులయిన దొంగలను అరెస్టు చేసి 10242 రూపాయల విలువయిన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు (స్వ.వి.

ఎస్. బి. చవాన్ నగరానికిరాక

హైదరాబాదు, సెప్టెంబరు 13

కేంద్ర ప్రణాళికమంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. బి. చవాన్ ఈ నెల 16న న్యూఢిల్లీ నుంచి హైదరాబాదుకి వస్తారు. ఆ రోజు ఉదయం గం. 10.30 లకు భారత ఇంజనీరింగ్ పరిశ్రమ అసోసియేషన్ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తారు. అదేరోజు రాత్రి 8 గంటలకు ఎఫ్.సి.సి.ఐ వాండేడ్‌కు బయలుదేరి వెళతారు. కిమ్మార్డీ నుండి హైదరాబాదుకు రాత్రి వస్తారు. మరుసటి రోజు ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

చౌక ఇళ్ళ డిజైన్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:

సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చౌకగా చక్కటి ఇళ్ళ డిజైన్లకు సంబంధించి 117 డిజైన్లను ప్రభుత్వ రంగంలోని జాతీయ భవన నిర్మాణ సంస్థ రూపొందించింది.

సంస్థ 70 మంది 480 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిచక్కని ధరతో మంచి యోగ్యమైన ఇళ్ళను నిర్మించినట్లు అవుతుగా రూపొందించిన డిజైన్లు కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి. (హిందూ)

పరంగల్‌లో డిప్యూటీ తాసిల్దారు ఇల్లు దోపిడీ

వరంగల్, సెప్టెంబరు 13 :

స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయం వెనుకభాగానున్న గవర్నమెంటు క్వార్టర్సులో వుండేవున్న శ్రీ బొక్కా రావు అనే డిప్యూటీ తహసీల్దారు ఇంటిపై శుక్రవారం రాత్రి నుమారు 11 గం. 4 గురు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి, రాళ్ళతో కిటికీలు బద్దలుకొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. దాడావారు. 20 వేలు విలువచేసే బంగారు నగలు దోపిడీచేశారు.

అదువచ్చిన శ్రీ బొక్కారావుకు కత్తి పోట్లు తగిలాయి. ఇంటో అదివారి మెళ్లోవున్న మంగళ సూత్రాలను పైతం లాక్కుని ఇంటాయన భార్యను తీవ్రంగా కొట్టి పారిపోయారు.

స్థానిక ఎస్. జి. వో, అనుపత్రిలో చెప్పిన శ్రీ బొక్కా రావు ఇప్పుడు కోలుకొంటున్నారు.

ఈ ప్రాంతంలో ఈమధ్య దొంగతనాలు, దోపిడీలు మితిమీరుతున్న దృష్ట్యా ఇక్కడ పనిచేస్తున్న రెండవ అట 11.30 గం., లకే ముగించాలనీ, రాత్రి 11.30 గం. లు దాటాక ఎవరూ రోడ్డుపై నడవకూడదని కలెక్టరు ఆర్డర్లు జారీచేశారు.

ఈ సంఘటన జరిగిం తర్వాత ప్రజలు భయభ్రాంతి చెందారు. తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.

చక్కెర ఫాక్టరీ కార్మికుల వేతనాల హెచ్చింపు

విశాఖపట్నం, సెప్టెంబరు 13 :

రాష్ట్రంలో అన్ని సహకార చక్కెర ఫాక్టరీల కార్మికులకూ నెలసరి వేతనాన్ని రూ 581 కి పెంచాలని పారిశ్రామిక కార్మికుల వేతన బోర్డు నిర్ణయించినట్లు కార్మిక, వేద సరవరాల శాఖ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి తెలిపారు. 1982 జనవరి నుంచీ ఈ పెరుగుదల అమల్లోకి వస్తుంది. నిజాం చక్కెర ఫాక్టరీ కార్మికుల వేతనాలు మాత్రం రు 585 అవుతాయి.

ఈ నిర్ణయం వల్ల కార్మికుల వేతనం తాత్కాలిక సహాయం తీసుకుని నెలకు రు 60 పెరుగుతుందని, జనవరి నుంచి ఏరియర్స్ వస్తాయని కార్మిక మంత్రి చెప్పారు.

ఇక్కడికి 35 కిలో మీటర్లదూరంలో అనకాపల్లిలో తుమ్మపాల సహకార చక్కెర ఫాక్టరీ కార్మిక యూనియన్ నాయకులతో శ్రీ వెంకటస్వామి ప్రసంగించారు.

తుమ్మపాల ఫాక్టరీ యాజమాన్యానికి, కార్మికులకు మధ్య సత్సంబంధాలు నెలకొని వుండటం ఎట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు. ఈ ఫ్యాక్టరీ కార్మికులందరూ ఫాక్టరీలో పెరి హాలిడ్లుగా వున్నారు. రాష్ట్రంలో ఇలాంటి స్థితి మరెక్కడా లేదని శ్రీ వెంకటస్వామి అన్నారు. కార్మికుల గృహ నిర్మాణానికి రాష్ట్ర పారిశ్రామిక గృహ నిర్మాణ కార్పొరేషన్ ద్వారా సహాయం అందించగలమని ఆయన హామీ ఇచ్చారు.

కరీంనగర్‌లో సారా దుకాణాల వేలం

కరీంనగర్, సెప్టెంబరు 13

జిల్లాలోని సారా అంగళ్ళను వేలం పాటగా క్రింద పేర్కొనదగిన ఈ ఏడాది ఆదాయం రు. 1.70 కోట్లు పెరిగింది. గత ఏడాది ఈ జిల్లాలో 1116 సారా అంగళ్ళను వేలం పాటగా రు. 4.66 కోట్లు రాగా, ఈ ఏడాది రు. 6.36 కోట్లు వచ్చింది. (స్వ)

టి. వి. లో ఆసియా క్రీడల ప్రసారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

హైదరాబాదు, సెప్టెంబర్ 13

ఇన్సాట్ 1.ఎ పనిచేయడం మానివేసినందున దేశవ్యాప్తంగా టెలివిజన్‌లో ఆసియా క్రీడలను చూపించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాటును చేయగలమన్న విశ్వాసాన్ని పార్లమెంటు సభ్యుడు, ఆసియా క్రీడల ప్రత్యేక నిర్వాహక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రాంనివాస్ మీర్ధా తెల్పారు.

భారత యువజన హాస్టళ్ళ సంఘం జాతీయ కార్యవర్గ సమావేశం సందర్భంలో ఆయన ఇక్కడికి వచ్చారు. దేశం అంతటా టెలివిజన్‌లో ఆసియా క్రీడలను చూపించాలని ఆయన కృతనిశ్చయంతో ఉన్నట్లు శ్రీ మీర్ధా తెల్పారు.

ప్రస్తుతం ఢిల్లీలో మొదట ట్రయల్ గేమ్స్‌లో 4500 మంది పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. రెండవ ట్రయల్ గేమ్స్ అక్టోబరులో ప్రారంభమౌతాయన్నారు.

యువజన హాస్టళ్ళ సంఘం కార్యనిర్వర్గం ఆదివారం ఇక్కడి సమావేశమైంది. పరిసర వాతావరణంపై ఒక స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయడానికి సమావేశం నిర్ణయించినట్లు శ్రీ మీర్ధా చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం యువజనహాస్టళ్ళపై జాతీయ సలహా సంఘాన్ని ఈ పరిసే నియమించిందని ఆయన తెల్పారు.

పేదదేశాల్లో 50 శాతం ప్రజలకు మురికివాడలే శరణ్యం

న్యూఢిల్లి, సెప్టెంబరు 13.

ప్రపంచంలోని పేదదేశ జనాభాలో 25 నుంచి 50 శాతం వరకూ ప్రజలు మురికివాడలో నివసిస్తున్నట్లు బిక్కిరాజు సమితి అనుబంధ సంస్థ యూనిసెఫ్ పత్రిక పేర్కొన్నది.

పేదదేశాల జనాభా ప్రతిఏడాది ఏడు కోట్ల 60 లక్షలు చొప్పున పెరుగుతున్నది. వీరిలో మూడింట రెండు వంతుల మంది పట్టణ ప్రాంతాల్లో, ఒక వంతు పల్లెల్లో స్థిరపడుతున్నారు.

2000 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా పెరుగుదలతో 88 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో స్థిరపడుతారు.

ఈ శతాబ్ది అంతకు జనాభా 50లక్షలకు మించిపోయే 60 దేశాల్లో 45 దేశాలు పేదదేశాలే. కోటికి పైగా జనాభావుండే 25 మహానగరాల్లో 19 పేదదేశాల్లోనే వుంటాయి.

పేదదేశాల్లో మురికివాడల్లో పుట్టి పెరిగే పిల్లలు తిండికి, నీటికి, వసతికి మొగం వాచిపోతారని, సరైనవిద్యకు, వైద్యానికికూడా నోచుకోరని ఈ పత్రిక పేర్కొన్నది.

మురికివాడల సమస్య పరిష్కారానికి అయాదేశాలు రకరకాల మార్గాలు అవలంబిస్తున్నా, సమర్థమైన సమగ్రమైన కార్యక్రమాలు అమలు కావడం లేదని ఈ పత్రిక తెలిపింది.

తెలుగుదేశంపై హనుమంతరావు విమర్శ హాస్యాస్పదం: భిక్షపతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13.

"తెలుగు దేశం" పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రయోజనాలను కాపాడే పార్టీ అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ హనుమంతరావు విమర్శించడం హాస్యాస్పదమని తెలుగుదేశం సగరశాఖ సమన్వయ సభ్యులు శ్రీ చీకటి భిక్షపతి పేర్కొన్నారు.

గత 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో టాటాలు, బిర్లాలు చాలా పేదవారై, వ్యవసాయ కూలీలు, భిక్షాగ్రాసాలు కోటీశ్వరులైనట్లు శ్రీ హనుమంతరావుకు కనిపిస్తున్నట్లున్నదనీ, అందుకే తమ పార్టీ పేదల పార్టీ అని చెప్పుకొనేందుకు ఆయన పనుకాడడంలేదని శ్రీ భిక్షపతి ఒక ప్రకటనలో వ్యంగ్యంగా అన్నారు.

20 సూత్రాల పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం లంచగొండితనాన్ని పెంచిందనీ, పంచాయతీ టూఆశ్రమణలకు పాల్పడ్డారని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎంత అభివృద్ధిని కోల్పోయారో బాధలు ఆమ భవిస్తున్న ప్రజలకు తెలుసు. ఈసారి ప్రజలే తగిన తీర్పు ఇస్తారని ఆయన తెలిపారు.

జనతా పార్టీ తీర్మానం

"ధాన్యం ధర రు. 150గా ఉండాలి"

నరసాపురం, సెప్టెంబరు 13 : నరసాపురం పట్టణ జనతా పార్టీ కార్యకర్తల సమావేశము శ్రీ బళ్ళ నర్సింహారావు అధ్యక్షతను జరిగింది. పట్టణ జనతా పార్టీ కన్వీనరు శ్రీ ఎస్. నాగభూషణం పార్టీ కార్యకలాపాల గురించి వివరించారు. అనంతరం సభ యీ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ పి. కె. శర్మ పాలకొల్లు పట్టణ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ గుడిమెట్ల వరహాలరెడ్డి, ఆరవల్లి వాస్తవ్యులు జనతాపార్టీ నాయకులు ఆకస్మిక మృతికి సభ సంతాపము వ్యక్తం చేసింది.

పీరూరు ప్రెస్ బిల్లును ఆమోదించవలదని రాష్ట్రపతిని కోరుతూ సభవారు తీర్మానించారు.

కోస్తా తీరం వెంబడి తడ, ఇచ్చాపురం రోడ్డు నిర్మాణానికి కేంద్ర తిరస్కృతిని ఈ సభలో తీవ్రంగా విమర్శించారు. దేశ రక్షణ అవసరాల దృష్ట్యా తీరప్రాంత ప్రజల అభ్యున్నతి దృష్ట్యా ఈ రోడ్డు అవశ్యకత ఎంతైనా ఉన్నదనియు కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం కోస్తా ఆంధ్ర ప్రజలకు చాలా నిరాశ కల్గించినదనియు, కావున వెంటనే ఈ రోడ్డు నిర్మాణము చేపట్టవలసిందిగా కేంద్ర ప్రభుత్వమును కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

పరి ధాన్యానికి క్వింటాలుకు 122 రూపాయల వంతున ఎస్. సి. ఐ. సేకరణ ధరగా ప్రభుత్వమునకు అగ్రికల్చరల్ కమిషన్ వారు ప్రభుత్వమునకు సిఫార్సు చేసి యున్న దృష్ట్యా ఈ రేటు ప్రస్తుత ధరవరుల పరిస్థితులలో రైతుకు గిట్టుబాటు కాదని కావున క్వింటాలుకు 150 రూపాయలు చొప్పున వెంటనే నిర్ణయించవలసిందిగా ప్రభుత్వము శాస్త్రం చేసి ధర పెంచిన పేదరైతులకు ఏమాత్రము ఉపయోగము లేదని ప్రభుత్వం మును కోరుతూ తీర్మానించారు.

నరసాపురం పి. డబ్ల్యు.డి. సబ్ డివిజన్ ఏరియాలోని రామన్న పాలెం పంటకాల్వకు ఆనీనర్లతో లాలూచీపడి,భూస్వాములుకాల్వకు అడ్డు కట్టు వేసి కాల్వ కిందివారు జెట్టిపాలెం, చామకూరిపాలెం, ఎల్. బి. చర్ల, నాడి, కొడవ, తూర్పు తాళ్ళు మొదలగు గ్రామాలకు చెందిన పేద రైతుల వేలాది ఎకరములకు పంట నీరు అందకుండా అన్యాయము జరుగుచున్నదని, మంచి నీటికి కూడా ఆ గ్రామస్తులు యిబ్బంది పడుతున్నారని కావున ప్రభుత్వము సత్వరమే చర్యలు తీసుకొని వారు గ్రామ రైతులకు నీరు సరఫరా సక్రమముగా అందులాగున చేయ వలసిందిగా కోరుతూ తీర్మానించారు.

విజయవాడలో డిశంబరు 11, 12 తేదీలలో జరుగబోవు రాష్ట్ర మహాసభలకు నరసాపురం తాలూకా నుండి 500 కార్యకర్తలను పంపుటకు సభ ఏకగ్రీవంగా తీర్మానించారు.

పార్టీ నిర్మాణం గురించి ఈ క్రింది కమిటీని ఏర్పాటు చేశారు. శ్రీ ఎస్. నాగభూషణం, శ్రీ కె. చంద్రశేఖర్, శ్రీ పి. కృష్ణమూర్తి, డాక్టరు ఎస్. నరసింహారావు, శ్రీ కత్తుల సూర్యారావు శ్రీ పి. సాంబమూర్తి, శ్రీ బళ్ళ నర్సింహారావు, శ్రీ కొండవీటి కాశీ, శ్రీ కె. బాలకృష్ణ గారలు కమిటీగా ఏర్పడ్డారు.

జిల్లా జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ టి. కె. ఆర్. శర్మ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. శ్రీ నల్లం శంకరరావు వందన సమర్పణ చేశారు.

కొడైకెనాల్‌లో అబ్దుల్లా భవనం

మద్రాసు,సెప్టెంబరు12: కొన్ని సంవత్సరాల క్రితం షేక్ అబ్దుల్లాను గృహ నిర్బంధంలో ఉంచిన కొడైకెనాల్‌లోని కోహినూర్ భవనానికి ఆయన పేరు పెడతారు. డిసెంబరులో అబ్దుల్లా జయంతి రోజున ఈ నామకరణ ఉత్సవం జరుగుతుంది.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ శాసన సభలో ఈ విషయాన్ని ప్రకటించారు. షేక్ అబ్దుల్లా మృతి పట్ల శాసనసభ వారు వినారం వ్యక్తపరచి శ్రద్ధాంజలి ఘటించారు.



అత్యధిక వేగంతో నడిచే రైళ్లను ప్రవేశపెట్టడంలో జపాను, ఫ్రాన్సు దేశాలు మార్గదర్శకాలైతే, పశ్చిమ జర్మనీ వాటితో పోటీకి తలపడుతున్నది. ఇటీవల మ్యూనిచ్ సమీపంలో జరిగిన పరీక్షల్లో చిత్రంలో చూపిన రైలు 350 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. దీని కోసం ప్రత్యేకంగా అయస్కాంత రైలు మార్గాన్ని నిర్మించారు. ఈ రైలును గ్లాస్-ఫైబర్, ప్లాస్టిక్‌లతో తయారుచేశారు. మ్యూనిచ్‌లో జరిగిన ప్రదర్శనలో ఈ రైలుకు ప్రత్యేక స్థానం లభించింది. (గ్లోబల్)

కరీంనగర్ జిల్లా సాహిత్య మహాసభలు

కరీంనగర్, సెప్టెంబరు 13

కరీంనగర్ జిల్లా 21 వ వార్షిక సాహిత్య మహాసభలు శ్రీ కతిపిండి వారాయణరాజు అధ్యక్షతన ఇటీవల జరిగాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం రీడర్ డాక్టరు ఎం. కులశేఖరరావు సభలను ప్రారంభించారు. సారస్వతి జ్యోతి మిత్రమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. రామేశం సరస్వతి పతాకావిష్కరణ కావించారు.

సభలు రసియిత శ్రీ లక్ష్మీకాంత మోహన్ జ్యోతిని వెలిగించారు. మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణరావు స్వాగత సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. నారాయణ స్వాగతం పలికారు. శ్రీ ఎం. రాజేశం, శ్రీ కృపాదానం, శ్రీ రాయల్ విశ్వనాథ్ శాస్త్రి, శ్రీ యస్. నరేందర్ ప్రభృతులు కవితా గానం చేశారు.

శ్రీ ఎ. లక్ష్మీరాజం వందన సమర్పణ చేశారు

సంఘ సేవకునికి సన్మానం

స్థానిక సారస్వత జ్యోతి నందనవనం గ్రంథాలయంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సేవకుడు, సారస్వత జ్యోతి మిత్ర మండలి వ్యవస్థాపకులు శ్రీ బి. వెంకటరామారావు 62 వ జన్మదినోత్సవం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభాసమావేశానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ పి. పార్థసారథి అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మ చైతన్య సరస్వతి పూజ నిర్వహించారు. శ్రీ యస్. సత్యనారాయణ శ్రీ బి. వెంకట రామారావును శాలువలో సత్కరించారు. శ్రీమతి బి. రాజేశ్వరమ్మ దీపపు పెమ్మను మహాకరించారు.

లెక్చరర్ శ్రీ మసూద్ జాఫరీ తోటపల్లి గాంధీ శ్రీ బి. వెంకటరామారావుకు అభినందన వ్యాసాన్ని సమర్పించారు.

శ్రీయుతులు యస్. సత్యనారాయణ రావు. జి. నారాయణ, వి. రామేశం, రాయల్ విశ్వనాథశాస్త్రి, పి. సుబ్బరాయశాస్త్రి, ముత్యయ్య, వై. హనుమంతరావు మలహరి గుప్త, పి. జగన్నాథరావు. బి. కోటేశ్వరరావు. శ్రీమతి బి. రాజేశ్వరమ్మ డాక్టర్ ఎస్. కె. మోహనుద్దీన్ ప్రభృతులు శ్రీ రావు సేవలను ప్రసంగిస్తూ మాట్లాడారు.

శ్రీ బి. వెంకటరామారావు త్రికలిడిండి వారాయణరాజు, శ్రీ లక్ష్మీకాంత మోహన్‌లను శాలువలతో సత్కరించారు. సన్మానితులు శ్రీ రావు ఉచిత రీతిన సమాధానమిచ్చారు. శ్రీ ఎ. లక్ష్మీరాజం వందన సమర్పణ చేశారు.

సంగింపు సమావేశం

ఉత్తమ సాహిత్యాన్ని అందించడానికి రచయితలు తృప్తిపల్చాలని కవిరత్న మద్దుకూరి, గుడివాడ భారతి సమితి కార్యదర్శి శ్రీ కోడూరి శ్రీరాములు అన్నారు.

కరీంనగర్ జిల్లా 21 వ వార్షిక సాహిత్య మహాసభల ముగింపు సమావేశంలో ఆయన మాటాడారు. డాక్టరు బి. లింగారెడ్డి జ్యోతిని వెలిగించారు శ్రీ మల్లంపల్లి రామలింగేశ్వర శర్మ పోతన సాహిత్యం, శ్రీ మామిడిపల్లి సాంబశివశర్మ ప్రాచీన సాహిత్యం, శ్రీ మలయశ్రీ.ఆధునిక సాహిత్యం శ్రీ చదాకుల నర్సింహం హిందీ తెలుగు సాహిత్యంలోగల భేదం, డాక్టరు యస్. కె. మోహనుద్దీన్ నేటి విద్యా విధానంలో మార్పుగురించి మాట్లాడారు. శ్రీ జి నారాయణ స్వాగతం పలికారు శ్రీ మామిడిపల్లి సాంబశివశర్మ పోతన పటాన్ని ఆవిష్కరించారు. శ్రీ యస్. సత్యనారాయణరావు వందన సమర్పణ చేశారు. (కం)

కరీంనగర్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియరు కాలేజి ఆవరణలో ఉపాధ్యాయ ఉత్సవం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ అబ్దుల్ మహమ్మద్ అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

డిప్యూటీ విద్యాధికారి శ్రీ రామస్వామి ఉత్తమ ఉపాధ్యాయుల పేర్లు ప్రకటించారు. శ్రీ కిమాల కరీంనగర్ శ్రీ వి. ఎల్. శాస్త్రి, కె నరసయ్య తదితరులు మాట్లాడారు. శ్రీ ఎస్. శంకరరావు వందనసమర్పణ చేశారు.

జేసీస్ క్లబ్ వార్షోత్సవాలు

కర్నూలు, సెప్టెంబరు 18 :

పట్టణంలో జేసీస్ క్లబ్ వార్షోత్సవాలను కలెక్టరు శ్రీ టి. మువిరత్నం ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు డా॥ ఎస్. పి. కృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. మాజీ అధ్యక్షుడు డా॥ గిద్దారెడ్డి, శ్రీమతి మంజులా గిద్దారెడ్డి. సర్వశ్రీ విశ్వనాథం,చంద్రమౌళి, థిలీప్, హెచ్. షా, ఆర్. వి. శేషయ్య తదితరులు ప్రసంగించారు.

కలెక్టరు ఈ సందర్భంగా మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతికి ఇలాంటి సంస్థల పేపలు ఎంతైనా అవసరమన్నారు. (కం)



TAMILNADU RAFFLE
DRAW RESULTS

82 వ డ్రా ఫలితాలు. తేది 10-9-1982 డ్రా స్థలము : రాజాజీ హాలు, గవర్నమెంటు ఎస్టేట్, మద్రాసు-600 002.

JS సీరీస్ JT సీరీస్

ఒక మొదటి బహుమతి రు. 1,00,000.
940574 సౌత్ ఆర్కాట్ 005256 తంజావూరు

రెండు కన్సోలేషన్ బహుమతులు రు. 2,000 వంతున.
940573 940575 005255 005257

రెండు రెండవ బహుమతులు రు. 10,000 వంతున.
171705 ఇతరరాష్ట్రము 895501 తిరుచ్చి
875885 మద్రాసు 998258 కన్యాకుమారి

నాల్గు కన్సోలేషన్ బహుమతులు రు. 1,000 వంతున.
171704 876884 895500 998257
171706 876886 895502 998259

రెండు మూడవ బహుమతులు రు. 5,000 వంతున.
141503 తంజావూరు 134024 కోయంబత్తూరు.
867232 ధర్మపురి. 477475 తిరునల్వేలి.

నాల్గు కన్సోలేషన్ బహుమతులు రు. 200 వంతున.
141502 867231 134024 477474
141504 867233 134025 477476

నలభై నాల్గవ బహుమతులు రు. 1,000 వంతున.
036041 326639 558113 041302 360158 651747
064980 343289 612946 064367 372893 655910
121929 383889 648192 096258 406160 672597
122457 396266 699004 115881 430491 677486
143396 431363 751971 148360 431540 685129
146071 447233 807772 151229 454807 691380
171091 450677 810940 155265 499502 696428
195208 452337 842484 168566 509647 745386
211809 456143 846543 172749 540416 758409
217826 468568 863129 182708 574587 812052
248938 521339 937948 223227 594871 821929
253647 531718 941052 271818 640362 868382
313540 554502 993555 279409 645498 956098
320854 ** ** 343391 ** **

యాభై అయిదవబహుమతులు రు. 500 వంతున (ఈ దిగువ అంకెలతో అంతమగు అన్ని నెంబర్లకు)
11157 44501 99647 33549 47568 59027
38850 94448 ** 40224 58256 **

అయిదువందల ఆరవబహుమతులు రు. 100వంతున (ఈ దిగువ అంకెలతో అంతమగు అన్ని నెంబర్లకు).
4300 7105 9578 0407 2592 9724
6685 8820 ** 0494 7682 **

తొమ్మిది ఏడవబహుమతులు రు. 50వంతున (ఈ దిగువ నాలుగు అంకెలతో అంతమగు అన్ని నెంబర్లకు).
0821 3712 ** 1878 5309 9314
1676 3809 8898 3585 5729 9496
1791 5527 9760 4325 8022 9586
2021 6077 ** 4473 ** **

పదివేలువిసిమిదవ బహుమతులు రు. 10వంతున (ఈ దిగువ 3 అంకెలతో అంతమగు అన్ని నెంబర్లకు).
002 375 820 889 020 410 459 999
098 642 835 ** 107 422 599 **
216 760 837 ** 350 432 829 **

క్లెయిములు స్వీకరణకు ఆఖరు తేది
ప్రభుత్వ ట్రెజరీలో 8—12—82
డైరెక్టర్ఆఫ్‌తమిళనాడు రాఫిల్, మద్రాసు—2వద్ద 8—3—83

వార్తా పత్రికలలో అచ్చు తప్పులకు ఈ డైరెక్టరేట్ బాధ్యత వహించదు. రిజల్టులు తమిళనాడు ప్రభుత్వ అసాధారణ గజిట్‌లో తమ నెంబర్లు పరిచూచుకొనవలెను.

REMEMBER TRI MONTHLY DRAW
10 20 30 every month
TWO FIRST PRIZES Rs. 1 LAKH EACH
BUY YOUR TICKET TRY YOUR LUCK.
DIRECTOR OF TAMILNADU RAFFLE, MADRAS-2

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29 Editor: S. Radha Krishna. Phones: 34007, 35567